జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 214 విశాఖపట్నం బుధవారం 20 ఏప్రిల్ 2022 8 పేజీలు వెల : 5.00

## జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రుల నియామకం



అమరావతి: జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రులను జగన్ ప్రభుత్వం నియమించింది. గుంటూరు- ధర్మాన, కాకినాడ- అప్పల్రాజు, శ్రీకాకుళం- బొత్స, అనకాపల్లి- రాజన్నదొర, పార్వతీపురం- అమర్నాథ్, విజయనగరం- ముత్యాలనాయుడును ఇన్‌చార్జ్ మంత్రులుగా నియమించారు. పశ్చిమగోదావరి- దాడిశెట్టి రాజా, ఏలూరు- విశ్వరూప్, తూర్పుగోదావరి- వేణుగోపాల్, ఎన్టీఆర్ జిల్లా- వనిత, పల్నాడు- కారుమూరి, బాపట్ల- సత్యనారాయణ, అమలాపురం- జోగి రమేష్, ఒంగోలు-మేరుగ నాగార్జున, విశాఖ-విడదల రజని, కృష్ణా- రోజా, నెల్లూరు- అంబటి రాంబాబు, కడప- ఆదిమూలపు సురేష్, అన్నమయ్య- కాకాణి,అనంతపురం- పెద్దిరెడ్డి, తిరుపతి- నారాయణస్వామి, నంద్యాల-అంజాద్ బాషా, కర్నూలు- బుగ్గన, సత్యసాయి- జయరాం, చిత్తూరు- ఉషశ్రీ చరణ్‌ను ఇన్‌చార్జ్ మంత్రులుగా ప్రభుత్వం నియమించింది.

## భారత దేశ సంప్రదాయ వైద్యం గురించి తెలుసు : డబ్ల్యూహెచ్ఓ చీఫ్



జామ్ నగర్ (గుజరాత్) : భారత దేశంలో సంప్రదాయ వైద్యం ఉన్నట్లు తనకు తెలుసునని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్ చెప్పారు. జామ్ నగర్‌లో డబ్ల్యూహెచ్ఓ అంతర్జాతీయ సంప్రదాయ వైద్య కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడారు. ఈ కేంద్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు డబ్ల్యూహెచ్ఓ, భారత ప్రభుత్వం మార్చి 25న ఒప్పందం కుదుర్చుకున్నాయి. మంగళవారం ఈ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఘెబ్రెయెసుస్ మాట్లాడుతూ, భారత దేశంలోని సంప్రదాయ వైద్యం గురించి తాను తెలుసుకున్నానని తెలిపారు. తాను తన గురువులకు కృతజ్ఞుడినని చెప్పారు. తాను బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగానని తెలిపారు. (మిగతా 2లో..)

## ఘనంగా స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివభాగ్యారావు చిన్న కుమారుడు

# కటికల శ్రీకాంత్ రిసెప్షన్..









హైదరాబాద్ ఏప్రిల్ 19(ప్రజాపాలన ప్రతినిధి) :స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు చిన్న కుమారుడు కటికల శ్రీకాంత్ పెళ్లి వేడుకలు మాల్దీవులలో ఘనంగా జరిగిన విషయం విదితమే.అయితే పెళ్లి వేడుకలను మాల్దీవులలో నిర్వహించిన రిసెప్షన్ ను మాత్రం బహుజన, స్నేహా క్లబ్ కుటుంబ సభ్యుల మధ్య బంజారాహిల్స్ మెహెది మంజిల్ లో ఘనంగా నిర్వహించారు. రివరెండ్ సురేష్ ప్రార్థన చేసి నవ దంపతులను ఆశీర్వదించారు. వధువు ఇండోనేషియా కు చెందిన ఇమాన్యుల్ విడ్జ్ జానార్కో విడ్జజ,సుసాన్ ప్రణత ల కుమార్తె జెన్నిఫర్ విడ్జజ.అమెరికాలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న శ్రీకాంత్ కటికల వివాహ వేడుకల అనంతరం ఇండియా లో అందరి మధ్య ఈ రిసెప్షన్ ఎంతో వైభవోపే తంగా గా జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు,కటికల స్వర్ణ లత దంపతుల తో పాటు కటికల వెంకట్ రావు దంపతులు, స్నేహా సంస్థల ఎం డి కటికల క్రాంతి కుమార్ , వైజాగ్, తిరుపతి, విజయవాడ,బాపట్ల, పొన్నూరు, చింతలపూడి దూర ప్రాంతాల నుంచి కూడా బంధుమిత్రులు స్నేహా సంస్థల సిబ్బంది, కటికల కుటుంబ సన్నిహితులు అందరూ పాల్గొన్నారు. (మిగతా 2లో..)

## ఏడాదిలో అన్ని జిల్లాల్లో పర్యటిస్తా: చంద్రబాబు



అమరావతి: టీడీపీపై కోపంతో ఒక సామాజిక వర్గంపై కక్ష సాధిస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. 'బాదుడే బాదుడు' నిరసనల్లో తాను పాల్గొంటానని వెల్లడించారు. మహానాడు వరకు 'బాదుడే బాదుడు' కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మే మొదటివారంలో తన పర్యటనలు ఉంటాయన్నారు. మహానాడు తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని తెలిపారు. నెలకు 2 జిల్లాల చొప్పున ఏడాదిలో అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్నారు.




# ప్రెసిడెంట్ ఎన్నికల వేళ... కిం కర్తవ్యం



న్యూఢిల్లీ, ఏప్రిలం 19, :త్వరలోనే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు. బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఈ ఎన్నికలను. మళ్లీ ఉనికి చాటుకునేందుకు కాంగ్రెస్ సైతం సై అంటోంది. దేశంలో వివిధ ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేకు వ్యతిరేకంగా కూటమి కడుతున్నాయి. శరద్ పవర్, మమతా, కేసీఆర్, స్టాలిన్, అఖిలేష్.. ఇలా పలువురు నేతలు, పలు పార్టీలు ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో తమ సత్తా చాటాలని తహతహలాడుతున్నాయి. దీంతో.. రాష్ట్రపతి ఎన్నికలపై అన్ని పార్టీలు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నాయి. దేశ ప్రథమ పౌరుడు అంటే ఆషామాషీ విషయం కాదు. అందుకే, ఇలాంటి ఎలక్షన్స్‌లో సంఖ్యాబలం కావాలంటే.. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అభ్యర్థులు ఎవరనేది కీలకమైన అంశం. అభ్యర్థిని బట్టి.. పార్టీలకు అతీతంగా ఓటేస్తుంటారు. అందుకే, కేండిడేట్‌ని బట్టే.. గెలుపు డిసైడ్ అవుతుంది. మంచి అభ్యర్థి బరిలో ఉంటే.. ప్రతిపక్షం కూడా మద్దతు ఇస్తుంటుంది. గతంలో అబ్దుల్ కలాం, ప్రణబ్ ముఖర్జీ, వెంకయ్య నాయుడు తదితరుల విషయంలో అలానే జరిగింది. అందుకే, ఈసారి కూడా బలమైన అభ్యర్థులను, ప్రతిపక్షాలకు ధీటైన కేండిడేట్స్‌ను బరిలో నిలిపేలా కొన్ని పేర్లు తెరమీదకు తీసుకొస్తోంది బీజేపీ-మోదీ. రాష్ట్రపతి అభ్యర్థిగా ఆనందిబెన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రధాని మోదీ ఏరికోరి మరీ ఆనందిబెన్‌ను ప్రెసిడెంట్ రేసులో నిలబెడుతున్నారని అంటున్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రిగా, సుదీర్ఘకాలం ఆ రాష్ట్ర మంత్రిగా పని చేసిన ఆనందిబెన్.. బీజేపీ నేతగా, మోదీ ప్రధాన అనుచరురాలిగా ఉన్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ గవర్నర్‌గా పని చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌కు గవర్నర్‌గా ఉన్నారు. ఇలా హార్డ్‌కోర్ బీజేపీ నేత అయిన ఆనందిబెన్‌ను ఎన్డీయే తరఫున రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తారని సమాచారం. మహిళా అభ్యర్థి కావడం మరింత కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు.ఇక, ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రస్తుత కేరళ గవర్నర్ ఆరీఫ్ మహ్మద్ ఖాన్‌ను బరిలో దించుతారని తెలుస్తోంది. బీజేపీ కూటమి తరఫున ముస్లిం కేండిడేట్‌ను పోటీలో నిలపాలనుకోవడం వ్యూహాత్మకం అంటున్నారు. వన్ కేండిడేట్, మెనీ టార్గెట్స్. బీజేపీపై ఉండే ముస్లిం వ్యతిరేక ముద్రను కాస్త మసకబార్చొచ్చు. ముస్లిం అభ్యర్థికి వ్యతిరేకంగా (మిగతా 7లో..)

## అధ్యక్షుడి అధికారాలకు కోతపెడతాం: శ్రీలంక ప్రధాని



కొలంబో: తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని విలవిల్లాడుతున్న శ్రీలంకలో ప్రజా నిరసనలు కొనసాగుతున్నాయి. అధ్యక్షుడు గొటబాయ రాజపక్స ఆయన కుటుంబం అధికారం నుంచి తప్పుకోవాలంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు గొటబాయ రాజపక్స సోదరుడు, ప్రధానమంత్రి మహీంద రాజపక్ష నేడు మాట్లాడుతూ.. అధ్యక్షుడి అధికారాలకు కత్తెర వేస్తామని అన్నారు. పార్లమెంటుకు మరింత సాధికారత కల్పిస్తామని, ఇందుకోసం రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పారు. (మిగతా 2లో..)

## భారత్ సాయం కోరిన రష్యా



న్యూఢిల్లీ/మాస్కో : ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో ప్రపంచ దేశాల తీవ్ర ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా.. భారత్ సాయాన్ని కోరింది. రష్యాకు మరిన్ని మెడికల్ పరికరాలు సరఫరా చేయాలని విన్నవించింది. ఈ అంశంపై ఈ నెల 22న భారత్, రష్యాలకు చెందిన కంపెనీలు వర్చువల్ సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. భారత్ నుంచి మెడికల్ సప్లయిలు అదనంగా పెంచడంపై ఈ సమావేశంలో ప్రతినిధులు చర్చించబోతున్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మెడికల్ డివైస్ ఇండస్ట్రీ ఫోరం కోఆర్డినేటర్ రాజీవ్ నాథ్ ఈ విషయాన్ని వెల్లడించారు. మరోపక్క రష్యా మార్కెట్‌లో భారత్ చాలా కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఎగుమతులను (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

### ఘనంగా స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివభాగ్యారావు చిన్న కుమారుడు ...

# కటికల శ్రీకాంత్ రిసెప్షన్..















(మొదటి పేజీ తరువాయి)

స్నేహా సంస్థల డైరెక్టర్ లు,మాస్టర్ కీ ఛానల్ ఎం డి జె బి రాజు,డైరెక్టర్ లు కెన్నిబాబు, , నేరేళ్ల కోటేశ్వరరావు, రామకృష్ణ, ప్రొఫెసర్ శ్యాంసుందర్, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, నమ్మి అప్పారావు, గుంజ నరసింహ రావు , గురజాల శ్రీనివాసరావు, అమిరిశెట్టి శ్రీధర్ ,ప్రకాష్, వసపాక నరసింహ , ఇనుగాల భీమారావు , మనోరంజన్, పున్నారావు, పరమశివం, డాక్టర్ ఓ.నాగేశ్వరరావు, కుసుమభోగరాజు, పద్మశర్మ తదితరులు ఈ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ఫోక్స్ కేసుల విచారణ వేగవంతం చేయాలి: జిల్లా ఎస్పీ

బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో బాపట్ల, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీలు, సిఐలు అధికారులతో నేర సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం నందు ఎస్పీ దర్యాప్తులో ఉన్న POCSO కేసులు, అన్ని గ్రేవ్ కేసులపై సమీక్షించారు. సర్కిల్ వారిగా పెండింగ్ కేసుల వివరాలు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, దర్యాప్తు తీరుతెన్నులపై జిల్లా ఎస్పీ అధికారులను ఆరా తీసి మరియు సంబంధిత కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, నిర్ణీత గడువులోపు దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న పోక్సో కేసులను ఎస్పీ గారు సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు, పురోగతి, ముద్దాయిల అరెస్ట్, చార్జిషీటు దాఖలు చేసే విషయాలలో తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. పెండింగ్ కేసుల సంఖ్యను త్వరితగతిన తగ్గించడానికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం అధికారుల చర్యలు తీసుకోవాలని, పోక్సో యాక్ట్ కేసులలో ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటకు ప్రత్యేక భాధ్యత తీసుకోవాలని, పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని, పోక్సో కేసులు 7 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. జిల్లాలో నాటుసారా నిర్మూలనకు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు మరియు %ూజుదీ% సిబ్బంది సంయుక్తంగా నాటుసారా కాచే స్థావరాలపై నిరంతర దాడులు చెయ్యాలని, క్షేత్ర స్థాయిలో ఇంఫార్మర్స్ వ్యవస్థను బలోపేతం చేసుకోసుకొని జిల్లాను నాటు సారా రహితంగా చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేసినారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో మహిళలకు దిశ యాప్ పై విస్తృతంగా



అవగాహన కల్పించాలని, వార్డు/ సచివాలయ మహిళా పోలీసులతో దిశ యాప్ డౌన్లోడ్ చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ %ూూజుూ% కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని తెలియచేసినారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని దొంగిలించిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక టీంములుగా ఏర్పాటు చేసుకోవాలని చూచించారు. ఎన్ ఫోర్స్ మెంట్ పెంచి అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలని అన్నారు. పాత నేరస్తులు మరియు రౌడీ షిటర్ల దినచర్యపై నిఘా పెంచాలని, పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న చెడు ప్రవర్తన గల వారికి, ట్రబుల్ మాంగర్స్ కు కౌన్సిలింగ్ ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కల్గించే ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని తెలిపారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్లో తనిఖీలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. నేరాలు దోపిడీల నివారణకు సమర్ధవంతమైన బీట్లు, పికట్స్, లర్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా పని చేయాలని, ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి భాదితులకు న్యాయం చేకూరుస్తామనే భరోసా కల్పించాలని అన్నారు. సిబ్బంది ఎవరైనా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిని ఉపేక్షించేది లేదని, వారిపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ శ్రీనివాసరావు , చీరాల డిఎస్పీ శ్రీకాంత్ గారు, డిఎస్పీ లక్ష్మయ్య , సర్కిల్ సిఐలు, పి కృష్ణయ్య , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగర తీరంలో మెట్రో పరుగులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 18, :విశాఖ వాసులకు మరో శుభవార్త. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. విశాఖసిగలో మెట్రో ను ఇమడ్చేందుకు శాయాశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్త మార్గాలతో కలిపి మొత్తం 77 కిలోమీటర్లకు విశాఖ మెట్రో రైలు డీపీఆర్ సిద్ధమైంది. ఈ మేరకు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావు వివరాలు వెల్లడించారు. ఈ అంశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ఆ తరువాత కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి అనుమతి తీసుకోవాలని వివరించారు. అనుకున్నవన్నీ సక్రమంగా జరిగితే ఈ ఏడాదే శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి, భోగాపురం, భీమిలి, పెందుర్తి ప్రాంతాలను లెక్కలోకి తీసుకోగా.. 40 లక్షలకు పైగా జనాభా ఉండడంతో లైట్ మెట్రోను పట్టాలెక్కించనున్నట్లు చెప్పారు. మొదటగా స్టీలుప్లాంటు– కొమ్మాది రూట్ నిర్మించి, ఆ వెంటనే మెట్రో సర్వీసును ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆ తరువాత మిగిలిన రూట్లను దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. మొదటి దశ పూర్తికి అయిదేళ్లు పడుతుందని చెప్పారు. మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటుకు హై పవర్ కమిటీ ఏర్పాటు చేసినట్టు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావు వివరించారు. హై పవర్ కమిటీ ఆధ్వర్యంలో రూ.14,309 కోట్ల వ్యయంతో మెట్రో రైలు ప్రాజెక్టు అంచనాలు రూపొందించినట్టు వెల్లడించారు. మెట్రో రైలు ప్రాజెక్టు నేపథ్యంలో స్థానికుల స్థలాలకు, భవనాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. విశాఖలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మెట్రో రైలు ప్రాజెక్టు రాకతో ప్రయాణికులు, చిరు ఉద్యోగుల కష్టాలు తీరుతాయని విశాఖ వాసులు



హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధ్యక్షుడి అధికారాలకు కోతపెడతాం: శ్రీలంక ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో రాజకీయ స్థిరత్వం కోసం, సంక్షోభంలో చిక్కుకున్న ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)తో చర్చలకు సహాయపడే వేగవంతమైన చర్యల్లో అధికార బదిలీ ఒకటని ప్రధాని మహీంద పార్లమెంటుకు తెలిపారు. ఆర్థిక సమస్యలకు పరిష్కారాలను వెతుకుతున్నప్పుడు దేశంలో రాజకీయ, సామాజిక స్థిరత్వం కలిగి ఉండటం చాలా ముఖ్యమని ప్రధాని అన్నారు. పార్లమెంటుకు మరిన్ని అధికారలతో కూడిన రాజ్యాంగ హెూదా సంస్కరణలతో మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అధ్యక్షుడు రాజపక్ష మరిన్ని అధికారాలపై దృష్టి కేంద్రీకరించారు. కాగా, ఆందోళనకారులు వరుసగా 11వ రోజైన నేడు కూడా అధ్యక్షుడి కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళనలు చేశారు. దేశం సంక్షోభంలో చిక్కుకుపోవడానికి ఆయన కారణమంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు, దేశం సంక్షోభంలో చిక్కుకుపోవడానికి తాను చేసిన కొన్ని తప్పులు కూడా కారణమని గొటబాయ నిన్న అంగీకరించారు. సాయం కోసం ఐఎంఎఫ్ వద్దకు వెళ్లడానికి ఆలస్యం చేయడం, శ్రీలంక వ్యవసాయాన్ని పూర్తిగా సేంద్రియం దిశగా నడిపించాలన్న ఉద్దేశంతో ఆగ్రోకెమికల్స్‌ను నిషేధించడం వంటి తప్పులు అందులో ఉన్నాయన్నారు. ఇవి సంక్షోభానికి దారితీశాయన్నారు. అయితే, ఆందోళనలు వెల్లువెత్తుతున్నా అధికార పీఠాల నుంచి తప్పుకునేందుకు అధ్యక్షుడు, ప్రధాని నిరాకరిస్తున్నారు. ప్రభుత్వంలో పాలుపంచుకోవాలన్న అధ్యక్షుడి ఆఫర్‌ను తిరస్కరిస్తున్న ప్రతిపక్షాలకు, సొంతంగా పార్టీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ లేకపోవడం గమనార్హం.

# భారత్ సాయం కోరిన రష్యా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది 10 రెట్లు పెంచి 2 బిలియన్ల రూపాయలు(26.2 బిలియన్ డాలర్లు)కు చేరుకోవాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుందని రాజీవ్ నాథ్ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించే రష్యా బిజినెస్ గ్రూప్ 'బిజినెస్ రష్యా' కూడా ఈ విషయాన్ని నిర్ధారించింది. యూరప్, చైనాల నుంచి రష్యాకు దిగుమతులు భారీగా తగ్గిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై దాడి నేపథ్యంలో ప్రపంచ దేశాల ఆగ్రహానికి గురవుతున్న రష్యాతో సంబంధాలను యథావిధిగా కొనసాగించాలని భారత్ నిర్ణయించింది. అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఎగుమతులకు మరింత ఊతమివ్వడమే లక్ష్యంగా స్థానిక కరెన్సీలలో చెల్లింపులకు ఇరు దేశాలు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చాయి. కాగా రష్యా నుంచి అదనంగా ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న భారత్‌ను అగ్రరాజ్యం అమెరికాతోపాటు మిత్ర దేశాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే.

# భారత దేశ సంప్రదాయ వైద్యం గురించి తెలుసు : డబ్ల్యూహెచ్ఓ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

బాలీవుడ్ ఫ్యాన్స్‌కు స్విస్ ఆల్ప్స్ చాలా ఇష్టమైన ప్రదేశమని చెప్పారు. సాక్ష్యాధారాలుగల సంప్రదాయ వైద్యాన్ని బలోపేతం చేయడానికి సైన్స్ శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకోవడానికి ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి సహకరిస్తున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తాత్కాలిక కార్యాలయంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి 250 మిలియన్ డాలర్లను సమకూర్చినందుకు, పదేళ్ళపాటు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తామని హామీ ఇచ్చినందుకు మోదీకి ధన్యవాదాలు చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, టెడ్రోస్ హిందీ, ఇంగ్లిష్, గుజరాతీ భాషల్లో మాట్లాడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఈ విధంగా మూడు భాషల్లో మాట్లాడటం తమ హృదయాలకు హత్తుకుందని చెప్పారు.

# స్వచ్ఛ సత్తెనపల్లికి అందరూ సహకరించాలి



సత్తెనపల్లి: ప్రజాపాలన: గృహ స్థాయిలోనే తడి, పొడి చెత్త పై అవగాహనతో వ్యర్థాలను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని,మహిళలు సహకరిస్తే స్వచ్ఛ సత్తెనపల్లి సాకారమవుతుందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం 11వ వార్డు కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ ఆధ్వర్యంలో చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీతులసి,సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన తర్వాత పంపిణీ చేయాలన్నదే మా ఉద్దేశ్యమన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు. కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయితేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. అనంతరం స్థానిక మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయన,కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్,లోక మాధవ,కోడిరెక్క దేవదాసు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

# బడుగు వర్గాల పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న

### వాసంశెట్టి గంగాధర్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: బడుగు, బలహీన వర్గాల పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు బీసీ నాయకులు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వాటర్ వర్క్స్ వద్ద నున్న ఆయన విగ్రహానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం (ఎఐబిసిఎఫ్) జిల్లా అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు ఆధ్వర్యంలో బీసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి మాట్లాడుతూ 1930లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఉప్పు తయారు చేసి ఉద్యమానికి ఊపునిచ్చారన్నారు. బ్రిటీష్ పాలనకు లచ్చన్నను అరెస్టు చేసి 40 రోజులు సబ్‌జైల్లో ఉంచారని, మరో నెల రోజులు బరంపురం జైలులో శిక్ష అనుభవించారన్నారు. 1952లో మద్రాస్ రాష్ట్ర శాసన సభకు ఎన్నికయ్యారన్నారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసిన ఆయనను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలన్నారు. బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో బీసీ కులాలకు మేలు చేయడానికి కృషిచేయాలన్నారు. ఈ దేశంలో సర్దార్‌లు ఇద్దరే ఉన్నారని ఒకరు సర్దార్ వల్లబాయ్ పటేల్.. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతికి సర్దార్ ప్రజలిచ్చిన కితాబు అని పేర్కొన్నారు. 1932లో శాసనోల్లంఘన ఉద్యమంలో లచ్చన్నను అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో ఐదు మాసాలు ఉంచారన్నారు. అంటరానితనంపై పోరాటం సాగించి హరిజన సేవా సంస్థలు స్థాపించి రాత్రి పాఠశాలలో నిర్వహించి హరిజన రక్షణ యాత్రలతో ప్రజలను ప్రభావితం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1947లో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) రాష్ట్ర శాఖ తొలి అధ్యక్షుడిగా కూడా పనిచేసారన్నారు. కోడి ప్రవీణ్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న ఈ దేశానికి అందించిన సేవలు ఎనలేనివన్నారు. బడుగు వర్గాల అభివృద్ధికి, గీత కులాల అభ్యున్నతికి కృషిచేసారని అన్నారు. బీసీ నాయకులు కోడి ప్రవీణ్, కడియాల వరబాబు, కడలి రామకృష్ణ, పితాని కుటుంబరావు, అప్పారి జయప్రకాష్, డాక్టర్ అనసూరి పద్మలత, కుడుపూడి పార్థసారధి, మునస అప్పారావు, అనసూరి వెంకట రమణ, పంపన అర్జున, కోట గోవింద్, ఉపేంద్ర, పితాని పైడిరాజు, గుత్తుల బులి సత్యనారాయణ, దొమ్మేటి సోమ శంకర్ రావు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని చాటిచెప్పిన హాబీబుల్ల ఖాన్ వితరణ



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: మతసామరస్యాన్ని చాటిచెప్పే విధంగా ఈస్టర్ పర్వదిన సందర్భంగా ఆదివారం క్రైస్తవ సోదరులకు వైసిపి నగర నగర శాఖ అధికార ప్రతినిధి ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి హాబీబుల్ల ఖాన్ పాలు వితరణ చేశారు. సుమారు యాభై లీటర్ల పాలు పాల పదార్థాలు, ఐస్ క్రీములు, క్రైస్తవులకు వారి పిల్లలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రబ్బానీ, సల్మాన్ ఖాన్, కరీం, కలాం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌కి ఎన్ హెచ్ ఏ ఐ ఆధ్వర్యంలో రెండు ఏజెన్సీల ద్వారా నాలుగు కంప్యూటర్లు అందచేత



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పాలనలో కార్పొరేట్ సంస్థలు, కాంట్రాక్టర్ లు తమవంతుగా భాగస్వామ్యం అవ్వడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు సంస్థ తరపున కంప్యూటర్లు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, సామాజిక భాధ్యతగా జాతీయ రహదారులు ఆధారిటీ (ఎన్ హెచ్ ఏ ఐ) సంస్థ ఆధ్వర్యంలో రెండు కాంట్రాక్టు సంస్థలు కలెక్టరేట్ కి రు. 2. 40 లక్షలు ఖరీదు చేసే నాలుగు కంప్యూటర్ లను అందించారని పేర్కొన్నారు. ప్రతి కార్పొరేట్ సంస్థ, కాంట్రాక్టర్ లు రాష్ట్ర అభివృద్ధి లో భాగస్వామ్యం అవ్వాలని పిలువు నిచ్చారు. సేఫ్ వే కాన్సెషన్ వారు రెండు, కొవ్వూరు- జి ఆర్ కన్స్ట్రక్షన్ వారు రెండు చొప్పున వారి సంస్థల తరపున నాలుగు కంప్యూటర్ లు బహుకరించి, తమ వంతు గా సామాజిక భాద్యతలు చేపట్టి మరికొందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్ హెచ్ ఏ ఐ సంస్థ చొరవ చూపి కంప్యూటర్ లను అందచేయ్యడం లో అధికారులను ఆమె అభినందించారు. కలెక్టర్ ని కలిసి వారిలో ఎన్ హెచ్ ఏ ఐ, పి.డి. సురేంద్ర, కొవ్వూరు ఆర్డివో ఎస్. మల్లిబాబు, కంప్యూటర్ లు అందించిన సేఫ్ వే కాన్సెషన్ ప్రతినిధి హరికిరణ్, కొవ్వూరు కి చెందిన జి ఆర్ కన్స్ట్రక్షన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టుమూర్తి అమరలింగేశ్వర రావు



కారంపూడి... ఏప్రిల్19 ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలో నీ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఆర్యవైశ్య నాయకులు పొట్టుమూర్తి అమరలింగేశ్వరరావును నియమించారు.నియమించిన సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మంగళవారం మాచర్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కి పూలదండలు వేసి దృశ్యాలతో ఆర్యవైశ్య నాయకులు సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ డైరెక్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# చిర స్మరణీయుడు సర్దార్ గౌతు లచ్చన్న

### గౌడ, శెట్టిబలిజ సంఘం నాయకుల నివాళులు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసిన పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని పలువురు బీసీ నాయకులు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వై-జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశయన, యాత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ కులాల కోసం ప్రాణదానం చేయడానికి కూడా ఆయన వెనుకాడలేదన్నారు. కల్లు గీత కార్మికులకు అన్నం పెట్టిన దేవుడని పేర్కొన్నారు. బీసీ కులాల మనస్సుల్లో చిరంజీవిగా నిలిచిపోయారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆనాడు ఆయన చేసిన పోరాటం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అటువంటి మహనీయుడిని అందరూ గౌరవిస్తున్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రెడ్డి రాజు, బీసీ ప్రముఖులు డాక్టర్ అనసూరి పద్మలత, మేడిశెట్టి తాతబ్బాయి, సానబోయిన రామారావు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రవి, పిన్నింటి ఏకబాబు, కడలి రామకృష్ణ, పితాని కుటుంబ రావు, సింహ నాగమణి, నరగ గోపాలకృష్ణ, బుడ్డిగ గోపాలకృష్ణ, గొర్రెల రమణ, ఆనెం చంటి అండ్ బ్రదర్స్, లోడ అప్పారావు, పంపన అర్జునరావు, మార్గాని సురేష్, వాసంశెట్టి సత్య, వాసంశెట్టి కుమార్, మునస అప్పారావు, గుత్తుల వివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విగ్రహ వ్యవస్థాపకులు రెడ్డి మణేశ్వరరావు విచ్చేసిన బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆ పసి ప్రాణం తిరిగి తీసుకుని రాగలరా: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 9 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర మంత్రి ఉష శ్రీ చరణ్ కళ్యాణదుర్గం ర్యాలీ వలన ఒక పసిప్రాణం కోల్పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం నా డు ఉదయం పట్టణ తెదేపా కౌన్సిలర్లు,మహిళ నేత లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అంగనవాడి సెల్ అధ్య క్షులు ఆచంట సునీత, తెదేపా నేతలతో కలిసి నిర స న కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య పాల్గొని మాట్లాడుతూకళ్యాణదుర్గంలో పసి ప్రాణం కోల్పోయిన ఆ బాధిత కుటుంబానికి రా ష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన న్యాయం చేయాలని డి మాండ్ చేశారు.ప్రజాక్షేత్రంలో ప్రజలకు పనులు చేస్తూ వారి సమస్యలపై దృష్టి పెట్టవలసిన ప్రజాప్రతినిధులే సామాన్య మానవులకు ఇబ్బంది కలుగజేయడం హే యమైన చర్యఅన్నారు.ఆ పసి ప్రాణం తిరిగి తీసుకు ని రాగలరా? ఆ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలి శోక సంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని వారి బాధను పట్టిం చుకున్న నాధుడే లేడున్నారుత్వరలోనే రాష్ట్ర ప్రజానీ కం వైసీపీ పార్టీకి చరమగీతం పాడనున్నారని జ్యో స్యం చెప్పారు రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం పసుపుకి పట్టం కట్టడం తథ్యం అన్నారు.

## వాలంటీర్లు జీతం కోసం పని చేయటం లేదు: ఎమ్మెల్యే జగన్మోహన్ రావు



నందిగామ ఏప్రిల్ 19 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో లింగాలపాడు గ్రామంలో వాలంటీర్లకు సేవా పురస్కారాలను స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవాలంటీర్ వ్యవస్థ ను ప్రారంభించి రెం డు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వరసగా రెండో సంవత్సరం కూడా సేవ పురస్కారాలను ప్రభు త్వం అందిస్తుందని వారికి ప్రోత్సాహకరంగా ఈ పుర స్కారాలను ప్రధానం చేయడం జరుగుతుందని, వా లంటీర్లు జీతం కోసం పని చేయటం లేదని, గౌరవ వే తనం తీసుకొని సేవా భావంతో సేవ చేస్తున్నారని, వా రి సేవలను కొనియాడారువేదిక మీద ఉన్న అంబారు పేట సర్పంచ్ ఐలపోగు రమాదేవి కూడా వాలంటీర్గా చేసి ఈరోజు ఆ గ్రామ సర్పంచ్ అయ్యారని ఆమెను అభినందించారు.మండలంలోని అంబారుపేట గ్రామ వాలంటీర్ ఒంటిపోగు రాజా కి సేవావజ్ర అవార్డు,పల్ల గిరి గ్రామ వాలంటీర్ వేల్పుల ప్రశాంతి కి, చందాపురం గ్రామ వాలంటీర్ వేల్పుల భగవాన్ కి సేవ రత్న అవా ర్డులు ను ఎమ్మెల్యే గారు ప్రధానం చేశారు.అనంతరం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు, ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాతృమూర్తి వైయ స్ విజయమ్మ జన్మదినం సందర్భంగా వేదికమీద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్ర మంలో నందిగామ ఎంపీపీ, ఎంపీడీవో, ఏపీ ఆగ్రో డెవ లప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,ఇద్దరు వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు సర్పంచులు, అధికారులు, వాలంటీర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో స్విమ్మింగ్ లో పథకాలు సాధించిన వారిని సన్మానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర స్థాయిలో 5వ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో ఎన్టీఆర్ జిల్లాకు 111 పతకాలకు గాను 73 పతకాలు జగ్గయ్యపేట వారు ఈత పోటీలోసాధించారు. ఈ పథ కాలు సాధించిన వారిని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అయనస్వగృహంలో ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారుఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ డ్రిమార్స్ స్విమ్మర్ అసోసి యేషన్ మాస్టర్ పొట్టబత్తిన పాండురంగారావు - ల క్ష్మిలను అభినందించారు, రాష్ట్రస్థాయిలో 111 పతా కాలకు గాను 73 పతాకాలు జగ్గయ్యపేట స్విమ్మర్స్ సాధించడం చాలా గర్వంగా ఉందని ఈ మెడల్ సా ధించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలి యజేశారుడ్రీమర్స్ స్విమర్స్ అసోసియేషన్ కోచ్ పాండురంగారావు మాట్లాడుతూ ఈ పతకాలు సా ధించిన వారిలో పొట్టబత్తిన లక్ష్మి,ఆదిలక్ష్మి నిహారి క,శారద,రమాదేవి భవాని,నాగమణి,దిడ్డి పాండు రంగారావు,హరియాలమందరావు, వర్మ,నారాయణ, తిరుపతిరావు, ఇలా పతకాలు సాధించిన వారు ఇంకా ఉ న్నారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నా గేశ్వరరావు,స్టాలిన్,యాలదండి శ్రీనివాసరావు, వెంక టేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



నరసరావుపేట.ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లా నూతన కలెక్టర్ శివశంకర్ ను ఎంఆర్పిఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను , డి ఆర్ వో ఓబులేసు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ నూతన పల్నాడు జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రావలసిన లోన్లు, కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న భూములను, ఎస్సీ కి రావలసిన సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరామని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు . కలెక్టర్ రావలసిన నిధులు విషయమై ప్రభుత్వంతో మాట్లాడి ఎస్సీలకు న్యాయం చేస్తానని తెలిపారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , నరసరావుపేట టౌన్ అధ్యక్షులు నందిగం ప్రసంగి, ఉప్పాళ్ళ మండల అధ్యక్షులు నాగేంద్రబాబు, రొంపిచర్ల నాయకులు రాపూరు పేతురు, నరసరావుపేట మండల నాయకులు జంగాల కిరణ్, మాల మహానాడు నాయకులు మేళం శరత్ కుమార్, మోదుగుల సాల్మన్ రాజు, మోదుగుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 20, ఏప్రిల్ 2022


## 'ఉక్కు'ను కరిగిస్తున్న జగన్ మౌనం

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే న్యాయ, ఆర్థిక సలహా సంస్థలను నియమించింది. తాజాగా ప్లాంట్ ఆస్తుల మదింపు సంస్థ కొరకు బిడ్లను ఆహ్వానించింది. కంపెనీని అమ్మేస్తాం లేదా మూసివేస్తామని కేంద్రం పదేపదే చెబుతున్నది. పార్లమెంట్ సాక్షిగా పెద్దఎత్తున స్టీల్ ప్లాంట్, దాని నిర్వాసితులు, కార్మికులపైన దుష్ప్రచారానికి ఒడిగట్టింది. కేంద్ర ప్రభుత్వ తెంపరితనంపై రాష్ట్ర ప్రభుత్వ స్పందన ఆందోళన కలిగిస్తున్నది. 32 మంది ప్రాణత్యాగాలతో తెలుగుజాతి సాధించుకున్న మన స్టీల్‌ప్లాంట్‌ను రక్షించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా, లేదా? అనే చర్చ ప్రజల్లో బలంగా నడుస్తున్నది. కేంద్రంలోని బిజెపి సర్కార్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి మిలాఖత్ అయ్యారా? అనే అనుమానాలు కూడా ప్రజల్లో కలుగుతున్నాయి. దేశ రాజధానిలో ముఖ్యమంత్రి తాజా పర్యటన ఈ అనుమానాలను మరింత బలపరిచేదిగా ఉన్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వద్ద విశాఖస్టీల్ గురించి ముఖ్యమంత్రి ఎందుకు ప్రస్తావించడం లేదు?ఈ నెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ప్రధానమంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన హామీలతో పాటు ఇతర సమస్యలను ప్రధానితో చర్చించటంతో పాటు ఒక మెమోరాండం సమర్పించారు. ఆ చర్చల్లో గానీ, మెమోరాండంలో గానీ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై కనీస ప్రస్తావన కూడా ముఖ్యమంత్రి చేయకపోవడం శోచనీయం. రాష్ట్రంలో ఈ అంశం ప్రధాన సమస్యగా ఉంది. తెలుగుజాతి యావత్తు విశాఖ ఉక్కును రక్షించుకోవాలనే దృఢ సంకల్పంతో ఉంది. అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమాత్రం దీనికి ప్రాధాన్యమివ్వడంలేదు. భోగాపురం ఎయిర్‌పోర్టు నేటికీ అతీగతీ లేదు. కానీ సైట్ క్లియరెన్స్ అప్రూవల్ అయిపోయిందనీ, ఎయిర్‌పోర్ట్‌కి తాజాగా క్లియరెన్స్ ఇవ్వమని కోరారు. 16చోట్ల బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాంతాలను కేటాయించాలని అడిగారు. అంతేగాక రాష్ట్రానికి అదనపు రుణం మంజూరు చేయమని ప్రాధేయపడ్డారు. ఇవన్నీ చూస్తుంటే విశాఖస్టీల్‌ప్లాంట్ అమ్మకంపై ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఒక అవగాహనకు వచ్చినట్లు అనిపిస్తున్నది. ఈ అనుమానానికి ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గత జనవరి 3న ప్రధానిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కును అమ్మే చర్యలు ఉపసంహరించాలని డిమాండ్ చేయలేదు. సరికదా ఆనాడు సమర్పించిన మెమోరాండంలో సైతం ఆ అంశాన్ని పేర్కొనలేదు. ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగానే తన ఢిల్లీ పర్యటనల సందర్భంగా విశాఖ స్టీల్ అమ్మకాన్ని ప్రస్తావనకు తేవడం లేదనే భావన ప్రజల్లో వ్యక్తమవుతున్నది.విశాఖ స్టీల్‌ప్లాంట్ మూడేళ్ల క్రితం వేలంలో బొగ్గు గనులను కొనుగోలు చేసింది. ఫలితంగా జార?ండ్‌లో 'రబోధి' బొగ్గుగనులను కేంద్రం కేటాయించింది. 188 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు సామర్థ్యమున్న గనులవి. ప్రైవేట్‌సంస్థలతో పోటీపడి విశాఖ స్టీల్ వాటిని దక్కించుకుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రద్దుచేసింది! ఆగమేఘాలమీద వాటిని వేలానికి కూడా పెట్టింది. ఇంత దారుణం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. కనీసం ఈ చర్యను ఖండించనూ లేదు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రధానమంత్రికి లేఖ కూడా రాయలేదు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంతగా లొంగిపోవాలి? మన స్టీల్‌ప్లాంట్‌ని రక్షించుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? విజయనగరం జిల్లా సారిపల్లి వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్‌కి 67 హెక్టార్లలో రివర్ శాండ్‌మైన్ ఉంది. స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్‌లో రన్నర్‌గా అత్యంత కీలకంగా అక్కడి ఇసుకను ఉపయోగిస్తారు. బొగ్గు గనులను కేంద్రం ఏకపక్షంగా రద్దు చేసినట్లే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకపక్షంగా రివర్‌శాండ్ మైన్‌ను రద్దుచేసింది. ఈ మేరకు స్టీల్ యాజమాన్యానికి నోటీసు పంపించారు. ఇసుక రీచ్ రద్దు చేస్తే స్టీల్ ఉత్పత్తులకు ఆటంకం కలగదా? ఈ ప్రాథమిక విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా? తెలిసీ ఎందుకు ఆగమేఘాల మీద రద్దుచేయాల్సి వచ్చింది? దీని వెనుక ఎవరి ప్రయోజనాలున్నాయి? ఇప్పటికే అధికారపార్టీ నాయకులు అక్రమంగా జొరబడి ఇసుకను తరలించుకుపోతున్నారు. ఇప్పుడు ఏకంగా వారి ప్రయోజనాలకోసం స్టీల్‌ప్లాంట్‌కి అన్యాయం చేయడానికి సమకట్టారు. ఇది ముఖ్యమంత్రికి తగనిపని.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో గంగవరం పోర్టు నేర్పాటు చేశారు. ఈ పోర్టుకి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు రెండువేల ఎకరాలు ఇచ్చారు. అందుకు పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వానికి పోర్టులో 10.4శాతం వాటా లభించింది. ఈ పోర్టు కార్గో హ్యాండ్లింగ్‌లో అధికభాగం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఎగుమతులు, దిగుమతులే. మోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయి తన వాటాను కేవలం రూ.645 కోట్లకు అదానీకి అమ్మేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఇవ్వమని స్టీల్ ప్లాంట్ కోరినా ముఖ్యమంత్రి అంగీకరించలేదు. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వ వాటా ప్లాంట్‌కు చెందిన రెండువేల ఎకరాల వల్లే 10.4శాతం వాటా వచ్చింది. అందువల్ల ఈ వాటాపై స్టీల్‌ప్లాంట్‌కే అధికారం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం లొంగుబాటు చర్యవల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి తీవ్రనష్టం వాటిల్లుతున్నది.కేంద్ర ప్రభుత్వం రెండేళ్ళ క్రితమే దొడ్డిదారిన స్టీల్‌ప్లాంట్ భూములను పోస్కోకి కట్టబెట్టడానికి కుట్ర చేసింది. ఐదు మిలియన్ టన్నుల సామర్థ్యంతో హైగ్రేడ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ పేర తెరమీదకి తీసుకొచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో బలవంతంగా పోస్కోతో కేంద్ర ప్రభుత్వం రహస్యంగా నాన్ బైండింగ్ ఒప్పందాన్ని చేయించింది. మూడువేల ఎకరాల ప్లాంట్ భూములను పోస్కోకి కట్టబెట్టడానికి మార్కింగ్ కూడా చేశారు. పోస్కో ప్రతినిధి బృందం దొంగచాటున ప్లాంట్ పరిశీలనకు కూడా వచ్చారు. ఈ అక్రమ చర్యలను స్టీల్ కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించారు. పోస్కో ఒప్పందాన్ని అడ్డుకోవాలని గుర్తింపు యూనియన్ విన్నవించింది. అయినా ముఖ్యమంత్రి పోస్కో ఒప్పందాన్ని వ్యతిరేకించలేదు. ఆ రోజే రాష్ట్ర ప్రభుత్వం నికరంగా, నిజాయితీగా పోస్కోని వ్యతిరేకించినట్లయితే ఈ రోజు మోదీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అంత తేలిగ్గా ముందుకుతెచ్చే సాహసం చేసి ఉండేది కాదు.ప్రధానమంత్రితో తాజా సమావేశానికి రెండు రోజుల ముందు స్టీల్ ప్లాంట్ బృందాన్ని ముఖ్యమంత్రి అమరావతికి పిలిపించుకున్నారు. రహస్యంగా చర్చించాల్సిన అవసరం ఏమిటి? రహస్యంగా మీ మధ్య జరిగిన చర్చలు ఏమిటి? వాటి వివరాలను నేటికీ ఎందుకు బహిరంగపరచలేదు? స్టీల్‌ప్లాంట్ అమ్మితే నష్టమేమిటి? కార్మికులకు ఎలాంటి ప్యాకేజీ ఇవ్వాలి? ఇత్యాది విషయాలతో పాటు 7 వేల ఎకరాల మిగులు భూముల గురించి చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి మొదటి నుంచీ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేయాలనే పాట పాడుతున్నారు. ఇప్పుడు మళ్లీ ఆ అంశాన్ని తెరమీదకు తీసుకొస్తున్నట్లు అనిపిస్తున్నది. ఎందుకంటే ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున కార్పొరేట్లకు అప్పగించే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. అందువల్ల స్టీల్ భూముల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా వ్యూహం పన్నిందా అనేదానికి ఈ రహస్య భేటీ తావిస్తున్నది.విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. తీర్మానాలు చేసి ఊరుకుంటే సరిపోతుందా? అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం స్ఫూర్తిని ప్రభుత్వం ఆచరణలో పెట్టాలికదా! వీటిల్లో ఏ ఒక్క చర్యనూ ప్రభుత్వం చేపట్టలేదు. పార్లమెంట్‌లో నాలుగు ప్రశ్నలు అడిగి, నాలుగుసార్లు మాట్లాడితేనే సరిపోతుందా? కేంద్ర ప్రభుత్వం వెనక్కు తగ్గనప్పుడు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి కదా? కార్మిక సంఘాలను ప్రధాన మంత్రి వద్దకు తీసుకెళతామన్నారు కదా. ఏడాది అయినా అతీగతీ లేదు. రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఈ ఉద్యమాన్ని బలపరుస్తున్నాయి.

# రాజీతో ముగిసిన 'వరి' పోరాటం!




అందరూ ఆశ్చర్యపోయేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపై పోరాడారు. తమ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో ధర్నాలు చేసి రాష్ట్రాన్నీ, ఢిల్లీనీ దద్దరిల్ల చేశారు. చివరాఖరికి ఏమైంది? 'తెలంగాణ రాష్ట్రం నుంచి పార్ బాయిల్డ్ రైస్ తీసుకోలేము. ముడి బియ్యం ఎంతైనా తీసుకుంటాం' అని ఎఫ్‌సిఐ ఇంతకాలం చెబుతూ వచ్చింది. 'మా రాష్ట్రం నుంచి పార్ బాయిల్డ్ రైస్ ఇవ్వం. ముడి బియ్యమే ఇస్తాం, మొత్తం తీసుకోవాలి' అని తాజాగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఎఫ్‌సిఐకి ఉత్తరం రాసింది. అంటే ఎప్పటిలాగానే రాష్ట్రం ధాన్యం సేకరిస్తుంది. మిల్లర్లు మిల్లింగ్ చేస్తారు, ఎఫ్‌సిఐ బియ్యం తీసుకుంటుంది. తెలంగాణ రాష్ట్ర సమితి ముందుకు తెచ్చిన నూతన జాతీయ ప్రొక్యూర్మెంట్ పాలసీ, బియ్యం కాకుండా ధాన్యమే ఎఫ్‌సిఐ కొనాలనే డిమాండూ పక్కకు పోయాయి.ఇది తమ విజయం అంటే, తమ విజయమని బీజేపీ, టిఆర్ఎస్‌లు జబ్బలు చరుచుకుంటున్నాయి. అయినా ఈ పార్టీలు ఈ రెండు నెలల్లో ఏమి సాధించాయి? ఇరు వైపులా చెబుతున్న అబద్ధాలు అర్థం చేసుకోలేక ఇంతకాలం గందరగోళంలో పడిన ప్రజలు ఇప్పుడు మరింత తికమకపడుతున్నారు. సేకరణ కేంద్రాలు సకాలంలో తెరవక ఎంఎస్‌పి కంటే తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుని, ఎంతో మంది రైతులు వ్యాపారుల దోపిడీకి గురయ్యారు. తమ నాయకులు రాజకీయంగా విజయం సాధిస్తే, తాము మార్కెట్‌లో ఎందుకు ఓడిపోయామో వారికి అర్థం కావడం లేదు.అర్థమైన వారికి మాత్రం ఒక విషయం స్పష్టంగా రుజువైంది. పాము బయట ఎన్ని మెలికలు తిరిగినా, ఎంతగా బుసలు కొట్టినా, పుట్టలోకి వెళ్ళేప్పుడు మాత్రం స్ట్రైట్‌గానే వెళుతుంది. బీజేపీతో టిఆర్ఎస్ పోరాటం అంతిమంగా రాజీలతోనే ముగుస్తుంది. ఈ లోపు వీలైనంతగా రాజకీయ వీధి నాటకాలతో వ్యవహారాన్ని రక్తి కట్టిస్తారు. ఒకరినొకరు ఆత్మరక్షణలోకి నెట్టుకుంటారు. ఎన్నికల నాటికి ప్రజలలో ఆధిపత్యాన్ని సాధించడమే ఉభయ పార్టీల లక్ష్యం. ఇక వెనక్కు రాలేనంతగా బీజేపీపై పోరాటంలో కేసీఆర్ ముందుకు వెళ్లిపోయారనే భ్రమలు చాలా మందికి ఉన్నాయి. స్వంత రాజకీయ తపన తప్ప, నిజంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్న పోరాటం కాదిది. అలా చేసి ఉంటే కథ భిన్నంగా ఉండేది.బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అధికారాలను కత్తిరిస్తూ ఎన్నో విధాన నిర్ణయాలు చేసింది, చేస్తున్నది. జిఎస్‌టి పేరుతో పన్నులపై ఆధిపత్యం చెలాయిస్తోంది. అడవులు, నదీ జలాలపై కూడా ఆధిపత్యాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నది. కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని కాలరాచి వేసింది. మూడు కొత్త సాగు చట్టాలపై భిన్న వైఖరులు ప్రదర్శించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ రాష్ట్రంలోకి జొరబడి ప్రజా సంఘాల కార్యకర్తలను ఎత్తుకుపోయి, ఊపా కేసులు బనాయించింది. వీటన్నింటినీ చూస్తూ మౌనంగా ఉండడం, జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం వలే తిరస్కరించకపోవడం టిఆర్ఎస్ నిజస్వరూపాన్ని వెల్లడిస్తాయి. వరి విషయానికి వస్తే, తెలంగాణలో వానాకాలం, యాసంగి సీజన్‌లలో రైతులు వరి ధాన్యం పండిస్తున్నారు. 2014-2015 సంవత్సరంలోని వానా కాలంలో స్థూల సాగు భూమిలో 22 శాతం విస్తీర్ణంలో మాత్రమే వరి పండించిన రైతులు 2020-21 సంవత్సరం వచ్చే సరికి 37.1 శాతం భూమిలో వరి పండిస్తున్నారు. యాసంగిలో 2014-15లో స్థూల సాగు భూమిలో 43.4 శాతం విస్తీర్ణంలో వరి సాగు కాగా, 2020-2021 వచ్చేసరికి 76 శాతం భూమిలో వరి సాగు విస్తరించింది. ఫలితంగా మన రాష్ట్ర అవసరాలకు మించి వరి ఉత్పత్తి అవుతున్న మాట వాస్తవం.పంటల ఉత్పత్తికి సంబంధించి పటిష్ఠ ప్రణాళిక నొకదాన్ని రూపొందించుకోవడం అనేది రాజ్యాంగం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన బాధ్యత. రాష్ట్ర ప్రజల, పశువుల ఆహార అవసరాలు, స్థానిక వ్యవసాయాధారిత పరిశ్రమల ముడి సరుకుల అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, మార్కెటింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో చేసుకునే ముందస్తు ఒప్పందాలను కూడా ఈ పంటల ప్రణాళిక సమయంలో దృష్టిలో పెట్టుకోవచ్చు.ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్నది పార్ బాయిల్డ్ బియ్యం సమస్య కాదు. మొత్తంగా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకుని, రెండు సీజన్లూ కలిపి 50 లక్షల ఎకరాలకు పరిమితం చేసుకుని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాల్సిన సమస్య. 2018లోనే నాబార్డ్ తన నివేదికలో, తెలంగాణ రాష్ట్రం, విద్యుత్ బిల్లులతో కూడిన ఖరీదైన నీళ్ళ వినియోగం రీత్యా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వరి, పత్తి సాగు తగ్గించుకుని, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయలు సాగు చేసుకుంటే మంచిదని స్పష్టమైన సూచన చేసింది. కానీ ఈ సూచనను గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పెడ చెవిన పెట్టి, రాష్ట్రాన్ని వరి వైపు నెట్టుకుపోయింది. కేంద్రం పార్ బాయిల్డ్ బియ్యం సేకరించలేమని చెప్పడంతో, అనివార్యంగా ఈ యాసంగిలో, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడానికి ఒక ప్రయత్నం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత వైఖరి వల్ల, కేంద్రంపై పోరాటం పేరుతో గత నెల రోజులుగా చేసిన కార్యాచరణ వల్ల ఈ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అయిపోయాయి.ఎప్పటిలాగే రాష్ట్రంలో పండిన వరిని ఎఫ్‌సిఐకి ముడి బియ్యం రూపంలో ఇవ్వడానికి మొదట్లోనే ఒప్పందం చేసుకుని, అందుకు అవసరమైన సేకరణ ఏర్పాట్లు చేసుకుని ఉంటే, రైతులకు మేలు జరిగేది. తన దృష్టి అంతా ప్రత్యామ్నాయ పంటలు వేసిన రైతుల మీద పెట్టి, వారికి కూడా ఎంఎస్‌పి వచ్చేలా చూస్తూ, అవసరమయితే కొన్ని పప్పు ధాన్యాల, నూనె గింజల, చిరు ధాన్యాల పంటలు తానే సేకరిస్తూ ముందుకు వస్తే, ప్రత్యామ్నాయ పంటలు వేసిన రైతులకు కూడా ఒక భరోసా ఉండేది. వాళ్ళు ధైర్యం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసినందుకు లాభం జరిగేది. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. ప్రత్యామ్నాయ పంటలకు వ్యాపారులు ఎంఎస్‌పి ఇవ్వడం లేదు.ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ పోరాటం అంతా నిజంగా వరి రైతుల కోసం చేసిందా? బడా రైస్ మిల్లర్ల లాబీ కోసం చేసిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మిల్లింగ్ అనేది ఒక వ్యాపారం. పైగా ఈ మిల్లర్లూ బియ్యం వ్యాపారంలో కూడా మునిగి ఉన్నారు. మిల్లింగ్‌లో వచ్చే ఉప ఉత్పత్తుల వ్యాపారంలో మునిగి ఉన్నారు. కోట్ల పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్న 'పెద్దవాళ్ళ'. ఇంతకాలం నాణ్యత పేరుతో రైతులకు కోతలు పెట్టీ, ఊక, నూకలు, తవుడు, పరమ్ లాంటి ఉత్పత్తులను అమ్ముకునీ, ఎఫ్‌సిఐ రూపొందించిన దిక్కుమాలిన నాణ్యతా ప్రమాణాలను అడ్డం పెట్టుకుని, కస్టమ్ మిల్లింగ్ రైస్ పేరుతో ప్రజలు తినడానికి పనికి రాకుండా నానా చెత్తా ఎఫ్‌సిఐకి అంటగట్టీ, రేషన్ బియ్యం రీసైక్లింగ్ ద్వారా కోట్ల రూపాయల లాభాలు గడించారు. ఒప్పందం ప్రకారం ఎఫ్‌సిఐకి ఇవ్వాల్సిన బియ్యం కూడా పూర్తిగా ఇవ్వటికీ ఇవ్వనేలేదని ఎఫ్‌సిఐ అంటోంది.పారాబాయిల్డ్ ఒద్దంటే ఈ సంవత్సరం నూకలు ఎక్కువ వచ్చి, రైస్ మిల్లర్లు నష్టపోతారని ప్రభుత్వ పెద్దలు గగ్గోలు పెట్టి రంగంలోకి దిగిపోయారు. క్వింటాలు ధాన్యం పట్టిస్తే 35 కిలోల బియ్యమే వస్తాయి కనుక, రైస్ మిల్లర్లు, నష్టపోకుండా, 3500 కోట్లయినా ఖర్చు చేస్తామని ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్‌లో రెండుసార్లు నొక్కి చెప్పారు. రైస్ మిల్లర్లకు ఎంత నష్టం వస్తుందో అంచనా వేయడానికి, ఐఏఎస్ అధికారుల కమిటీని కూడా వెంటనే నియమించారు. ఇందులో కమీషన్లు, కుంభకోణాలు నిండి ఉంటాయని వేరుగా చెప్పనక్కర లేదు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, మిల్లింగ్ చార్జీలే మిల్లర్లకు పెంచి చెల్లించి, ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలోకి తెచ్చి, మొత్తం ఉప ఉత్పత్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. నూకలను ఇథనాల్ పరిశ్రమకు అమ్ముకోవచ్చు, తవుడును పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు సబ్సిడీపై అందించవచ్చు. యాసంగిలో బియ్యం రికవరీ తక్కువ ఉంటుంది కాబట్టి, ఆ మేరకు అందించాల్సిన బియ్యం పరిమాణం తగ్గించాలని ఎఫ్‌సిఐని కోరి ఒక ఒప్పందానికి రావచ్చు. ఇకపై యాసంగిలో వరి ఎక్కువ వేయకుండా, అవసరమైన వరి ఖరీఫ్‌లోనే పండించుకోవచ్చు.ప్రతి సంవత్సరం ఎంఎస్‌పి ప్రకటించే సిఏసిపి సంస్థ అంచనా ప్రకారం తెలంగాణాలో 2021-2022 సంవత్సరానికి వరి ధాన్యం సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) క్వింటాలుకు 1839 రూపాయలు. ఈ ఖర్చు ఆధారంగా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ప్రకటించాల్సిన ఎంఎస్‌పి 2719 రూపాయలు. కానీ ప్రకటించిన ధర క్వింటాలుకు 1960 రూపాయలు. అంటే ప్రతీ సీజన్‌లో ప్రతి క్వింటాలుపై తెలంగాణ రైతులు 750 రూపాయలు నష్టపోతున్నారన్నమాట. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం సమగ్ర ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు 2738 రూపాయలు.

ఖర్చు పరంగానే రైతులు క్వింటాలుకు నికరంగా 778 రూపాయలు నష్టపోతున్నారు. ఎకరానికి 20 క్వింటాళ్ల పంట పండితే రైతులకు న్యాయమైన ధర రాక కనీసం 15,000 రూపాయలు నష్టం జరుగుతున్నది. మరి ఎప్పుడైనా, ఈ ప్రభుత్వం ఈ నష్టాన్ని రైతులకు పూడ్చడానికి ఇంత ఆతృత పడిందా? నష్టపరిహారం చెల్లించడానికి సిద్ధపడిందా? ప్రత్యామ్నాయ పంటలు వేసిన రైతులకు బోనస్ అందించడానికి, లేదా ఎంఎస్‌పి ఇవ్వడానికి సిద్ధపడిందా?రాష్ట్రంలో ప్రజాస్వామిక దృక్పథం, పర్యావరణ స్పృహ, సామాజిక న్యాయ కోణం ఏ మాత్రమూ లేని ప్రభుత్వ పాలన వల్ల రైతులు, ఇతర పేదలు ఎప్పటికప్పుడు సంక్షోభంలో పడుతున్నారు. విషయాలను సరిగా అర్థం చేసుకుంటూ, ఈ నిరంకుశ, నిర్లక్ష్య పోకడలను ఎదిరించడానికి ప్రజలు సిద్ధపడినప్పుడే పాలకుల ఈ ధోరణి మారుతుంది.

# ఒక ఎండా కాలపు దాహం

ఈ వేసవి కాలం
దోసిళ్ళ లోంచి క్షణాల్ని ఒంపుకుంటూ
గొంతులోని తడిని ఎగరేసుకుపోతూ
ఎండను రాల్చుకుంటుంది

ఇంటిలోంచి కళ్ళు బయట ఆరేస్తే చాలు
పిల్లలు మూగిన ఐస్ క్రీం బండి
బాధ్యత రెక్కల్ని విప్పుతుంది
కన్నీటి దుఃఖాల్ని
లోలోపల ఆరేసుకుంటుంది .
ఇంటి లోపల ఉతికిన వస్త్రాల్ని చూస్తే
చాలు
బయట ఎండలో
వయసు భారాన్ని లెక్కచేయని
ఇస్త్రిరి పెట్టి ముసలివాడు
బొగ్గుల నిప్పుల్లోంచి జీవితాన్ని చూపిస్తాడు
ఎండ పేలిపోతున్నా బండి కదలదు
శ్వాస ఆగిపోతున్నా
బతుకు పోరాటం ఆగదు

చూపులు తిప్పుకుని
నీటి టబ్బు వైపు చూస్తే చాలు
గడపలో నీటి కోసం కాకులు
ఊగుతుంటాయి.
నీట మునుగుతుంటాయి
ఒక ఎండాకాలం నీటి స్పర్శ కోసం
గొంతులు మథన పడుతుంటాయి

నా చుట్టూ ఎండను తీసి గొడుగులా కాసి
ఒక్కో గొంతులో నీటినిపోసి
స్వచ్ఛంగా స్వేచ్ఛగా
పక్షిలా బతకాలనుంటుంది

ఒక ఎండాకాలపు దాహం
మనిషిని కాల్చుకుంటే ఎంత బావుణ్ణు
చినుకునై కురిస్తే ఇంకెంత బావుణ్ణు

– గవిడి శ్రీనివాస్



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 19(ప్రజాపాలన ప్రతినిధి) : నరసరావపేటలో పట్టణం లోని కార్యాలయంలో.. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని 13 మంది లబ్ధిదారులకు వచ్చిన 8 లక్షల 75 వేల రూపాయల సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులను నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు , జెడ్పీటీసీ చిట్టిబాబు , రొంపిచర్ల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## దేశ భవిషత్ విద్యార్థుల పైన ఆధారపడి ఉంది



నరసరావుపేట.ఏప్రిల్ 19(ప్రజాపాలన ప్రతినిధి) : జె ఎన్ టి యూ ఎన్ లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ మంగళ వారం జె ఎన్ టి యూ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ జరిగింది దీనికి ముఖ్య అతిధిగా నరసరావుపేట స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్ కె జంగు మహబూబ్ సుభాని పాల్గొన్న రు. ఈ సందర్భంగా స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మై స్టేట్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా తమ మంచి భవిషత్తు ను పాడుచేసుకోకుండా సమాజ సేవకు దేశ అభివృద్ధికి పాటుపడాలి అని విశ్వవిద్యాలయాలు విద్యా సంస్థలు దేశ అభివృద్ధికి ఉపయోగ పడాలేతప్ప సంస్కృతి సంప్రదాయాలు విచ్చిన్నమ్ కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థిని విద్యార్థులు పైన అధ్యాపకులపైన ఉంది అని తెలిపారు ఈ కార్యకామములో డాక్టరు ఎం నాగ ప్రియ, శ్రీమతి రాధిక, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసరు %జష్ట్ర% శ్రీనివాసరావు , వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె శోభన్ బాబు వివిధ విభాగ అధిపతులు ఆధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో మంచి నీళ్లతో పాటు, మజ్జిగ పంపిణీ ప్రశంసనీయం: రిటైర్డ్ హెచ్ ఎం. గుత్తి హేరంభరరావు



చీరాల, ఏప్రియల్ 19, ప్రజాపాలన : చీరాలమండలం జాండ్రపేట బి.వీ., బీ.ఎన్.ఉన్నత పాఠశాలలో 1984-1985 పూర్వవిద్యార్థుల ఆధ్వ ర్యంలో,మంచినీటితో పాటు, మజ్జిగ కూడా పంపిణీ చేసేలా,ఏర్పాటుచేసిన చలివేంద్రంను,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు గుత్తి హేరం భరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1984-1985 పూర్వవిద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం,చాలా గొప్పదని ప్రశంసించారు.మంచినీటితో పాటు, మజ్జిగకూడా పంపిణీ చేయాలని, సంకల్పించడం చాలా అభినందించదగిన విషయమని, నిర్వాహకుల ను మెచ్చుకున్నారు.నిత్యం రద్దీగాఉండే చీరాల-ఒంగోలు ప్రధానరహదారిలో,చలివేంద్రం ఏర్పాటుచేయాలనే పూర్వవిద్యార్థుల ఆలోచన, అభి నందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, న్యాయవాది శ్రీనివాసరావు, రాయని రాంబాబు, చంద్రమౌళి, నందం.ఆంజనేయులు, నాసిక జగదీష్ బాబు, గుత్తి మాధవి, బిజినేపల్లి వెంకటేశ్వర్లు, ఆయారంగాల ప్రముఖులు, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ అన్నసమారాధన కార్యక్రమం- శ్రీరామనవమి ఉత్సవాలప్రత్యేకపూజల్లో పాల్గొన్న వైసిపి యువనేత కరణం వెంకటేష్



చీరాల, ఏప్రియల్ 19, ప్రజాపాలన : చీరాల హరిప్రసాద్ నగర్ ఆర్కే కాన్వెంట్ పక్క వీధిలోని, రామమందిరంవద్ద, సాయి శ్రీనివాస సైకిల్ స్టోర్స్ అధినేత వి.శ్రీనివాసరావు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, శ్రీరామనవమి ఉత్సవాలు, అత్యంతఘనంగా కన్నులపండువగా ముగిశాయి. రామనవమి ఉత్సవాల ముగింపురోజు, భారీఅన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.సీతారామలక్ష్మణ సమేత హనుమంతుల విగ్రహాలకు ప్రత్యేకఅలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,భారీ అన్నసమారాధన కార్యక్రమానికి,చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమారుడు, వైసిపి యువనేత కరణం వెంకటేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు లు హాజరయ్యారు.కరణం వెంకటేష్‌కు, ఆలయకమిటీసభ్యులు సాదరస్వాగతం పలికారు. చీరాలనియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోరుతూ, కరణం వెంకటేష్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపినాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద రహిత నగరంగా విజయవాడను తీర్చిదిద్దుదాం

## హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ప్రాణం చాలా విలువైనదని, తమపై ఆధారపడిన కుటుంబం కోసం ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సుందరయ్యనగర్ లోని గాయత్రి విద్యాలయం హైస్కూల్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణపై నిర్వహించిన అవగాహనా ర్యాలీని స్థానిక కార్పొరేటర్ వెూదుగుల తిరుపతమ్మతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులచే నిర్వహించబడిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. బాల్యం నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. చిన్నతనం నుంచే హెల్మెట్ ధరించడం మొదలుపెడితే.. భవిష్యత్తులో అది ఒక మంచి అలవాటుగా మారుతుందన్నారు. అలాగే రోడ్డుపై ప్రయాణించే సమయంలో సిగ్నల్ లైట్లను ఫాలో అవ్వాలని, ఎదుటి వాహనాలను ఓవర్ టేక్ చేయడం వంటివి చేయకూడదని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలన్నారు. నిర్లక్ష్యం, అతివేగం అనర్థానికి దారితీస్తుందన్నారు. హెల్మెంట్ ధరించి వాహనం నడపడం వల్ల అనుకోని పరిస్థితిలో ఎలాంటి ప్రమాదం వాటిల్లినా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చన్నారు. నగరం నానాటికి విస్తరిస్తున్న తరుణంలో శివారు ప్రాంతాలన్నీ కూడా విజయవాడకు కేంద్రంగా మారుతున్నాయన్నారు. ఇటువంటి సమయంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని.. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా కండ్రిక జంక్షన్ వద్ద ఇటీవల సిగ్నలింగ్ బ్లింకర్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తుచేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కొందరు దాతలు కూడా తమ వంతు సాయంగా ముందుకు వస్తున్నారన్నారని వెల్లడించారు. విదేశాలలో ట్రాఫిక్ నిబంధనలు చాలా కఠినతరంగా ఉంటాయని.. ఆ తరహాలో మన ప్రాంతంలో రూల్స్ ను అమలు చేస్తున్న పోలీస్ శాఖను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే నియోజకవర్గంలోని స్కూల్స్, కాలేజీలు, ఆస్పత్రులు, అపార్ట్ మెంట్లు, షాపింగ్ మాల్స్ సహా రద్దీ ప్రాంతాలలో అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసే కార్యక్రమం వీఎంసీ వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. కనుక ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో గాయత్రి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆకుల గోపాలకృష్ణ, మేనేజింగ్ డైరక్టర్ ఆకుల మాధవి, డైరక్టర్ ఆకుల అభిలాష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్, VHEEDU రోడ్ సేఫ్టీ ఎన్జీవో డైరక్టర్ వాసు, సీఐ హనీష్, నాయకులు సీహెచ్ రవి, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## సామినేని విశ్వనాథం దగ్గర నుంచి ఆ కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి: పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమంచి నాగేశ్వరరావు



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 ప్రజా పాలన ప్రతినిధిఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభానుని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ కారుమూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారుఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉదయభాను తం డ్రిగారైన సామినేని విశ్వనాథం దగ్గర నుంచి ఆ కు టుంబంతో తనకి ఎంతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని తెలియజేసారు,అలాగే రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవారికి ఇంటికి రేషన్ బియ్యం అందజేయా లని అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ప్రయోగాత్మకమైన విధానాలు ప్రజలకి ఎం తో ఉపయోగకరంగా ఉన్నాయని,మరికొన్ని రోజుల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెడుతున్న రేషన్ కి బదులు గా నగదు పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగపడే వి ధంగా కృషి చేస్తామని దీనికి సంబంధించిన విధివిధా నాలను పూర్తిగా రూపకల్పన చేస్తున్నామని తెలి పా రు,అలాగే ప్రతిపక్షలు ఈ విధానాన్ని హేళన చేస్తు న్నాయని వారి మాటలకు దీటుగానే మెరుగైన విధా నాలతో మంచి ఫలితాలు సాధిస్తామని తెలియజేసా రు,పెండింగ్లో ఉన్నటువంటి పాత రేషన్ కార్డులను రా బోయే రెండు మూడు మాసాల్లో పూర్తి స్థాయిలో కి అమలులోకి తీసుకు వస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖమంత్రి గా బాధ్యతలు చేపట్టిన కారుములా నాగేశ్వరావుకి హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేశారు, అలాగే కారుములా నాగేశ్వ రరావు మంచి అనుభవం ఉన్న వ్యక్తి అని ఆంధ్రప్రదే శ్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉండడం చాలా సం తోషంగా ఉందని అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ప్రజలందరికీ అన్నిరకాల సౌక ర్యాలకు కృషి చేస్తారని అని కోరుకుంటున్నానని తె లియజేశారుతదనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి తో కలిసి అందజేశారు.

## తాన అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఎంపికైన యువకవి గుండాల రాకేష్...



పల్నాడు జిల్లా. నరసరావుపేట.ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉత్తర అమెరికా తెలుగు సంఘం తన ప్రపంచ సాహిత్య వేదిక ఆజాదీకా అమృత మహోత్సవ్ ఉత్సవాలు పురస్కరించుకొని పలు సామాజిక అంశాలపై ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ కవితా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటకు చెందిన యువ కవి గుండాల రాకేష్ ఎంపికయ్యారు. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22, 23, 24 తేదీలలో లో జూమ్ లో తానా నిర్మించబోతున్న ప్రపంచ స్థాయి కవిత వేదిక మీద గుండాల రాకేష్ తమ కవితలను వినిపించ బోతున్నారు. ఈ సందర్భంగా ఇంతటి విశేషమైన కార్యక్రమంలో తమని ఎంపిక చేసిన అంతర్జాతీయంగా పరిచయం చేస్తున్నందుకు తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురు మల్ల శ్రీనివాస్ , ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర కు ధన్యవాదాలు తెలిపారు. అనేకమంది దేశ విదేశీ తెలుగు కవులు ప్రముఖులు హాజరయ్యే ఈ తానా కవిత లహరి కార్యక్రమం తన అధికార యూట్యూబ్ ఛానల్స్, ఫేస్బుక్ చానల్స్ లో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని అమెరికాతో పాటు యూరప్ దేశాలలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ఈటీవీ, మన టీవీ, సాక్షి టీవీ, టీవీ9, టీవీ ఆసియా ,మన తెలుగు మరియు ఇతర ప్రపంచ మాధ్యమాలలో ప్రచారం కానుందని తెలిపారు. సరసమైన భాషల కోసం రచనలు చేసి చేసిన గుండాల రాజేష్ గతంలో ఎన్నో కవితలు, వ్యాసాలు రాయటం జరిగిందని తెలిపారు . ప్రస్తుతం వీరు నరసరావుపేటలోని శ్రీ విద్యా వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారని తెలిపారు. వీరు రాసిన అనేక కవితలు ప్రముఖ దిన పత్రికలు ప్రచురితమైనాయని, ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నారు అని తెలిపారు. నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకుని వెళ్లిన గుండాల రాకేష్ ను నగరం పెద్దలు, ప్రముఖులు సాహితీవేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

## మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కష్టపడుతున్నాం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన హాస్పటల్ అభివృద్ధి కమిటీ 2వ మీటింగ్ జరిగింది. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రంగారావు హాస్పిటల్ సూపరింటెండెంట్ నాయక్ .. ఈఈ , డీఈ .. హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా మార్చడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. లింగంగుంట్ల వద్ద ఏర్పాటు చేసిన కొత్త హాస్పిటల్ కొవిడ్ సమయంలో బాగా పనిచేసిందని అన్నారు. ప్రైవేట్ వైద్యులు కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించిన ఘనత కేవలం నరసరావుపేటకే దక్కింది అన్నారు. నెల రోజుల్లో చిన్న చిన్న పనులు పూర్తి చేసి.. జూన్ లో లింగంగుంట్ల ఆసుపత్రి నుంచి వైద్య సేవలు ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. వైద్యుల కొరత ఉన్నట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఖండించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు ఎక్కడ కూడా అంతరాయం లేదన్నారు. మెడికల్ చరిత్రలో 14 వేల పోస్టులు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భర్తీ చేశామని తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఇంత మొత్తంలో పోస్టులు భర్తీ చేయలేదు అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో భర్తిల ప్రక్రియ జరుగుంటే విమర్శించడం సమంజసం కాదన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం 10 డయాలసిస్ యూనిట్లు రన్ అవుతున్నాయి అని స్పష్టం చేశారు. మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కష్టపడుతున్నాము అని వివరించారు.

## వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



జగ్గయ్యపేట ఏప్రిల్ 19 ప్రజాపాలన ప్రతినిధి: మం డ ల పరిధిలో తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారికి చక్రతీర్ధ స్నా నం మరియు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించు ట జరిగినదని ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారని ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ పసుపులేటి రాధాసుబ్రమన్యేశ్వరరావు ఆలయ సహా యకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం కే టి ఎన్ వరప్రసాద్ ప్రకటన చేసారు.

## నారా లోకేష్ ను కలిసిన పొత్తూరి, కొవ్వలి



నరసాపురం, ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నాయకుడు, ఎన్ఆర్ఐ కొవ్వలి రామ్మోహన్ నాయుడు లు మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా పరిస్థితులపై వారు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి రామరాజు, రామ్మోహన్ నాయుడులు పార్టీపరంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను, చేస్తున్న కృషిని నారా లోకేష్ ప్రశంసించారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాలను కలుపుకుని రానున్న 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దానికి తన వంతు సహకారం అందిస్తానని నారా లోకేష్ వారికి సూచించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలో విజయ ఢంకా మోగించి తిరిగి పార్టీ జెండా ఎగరవేస్తామని తద్వారా నారా చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేసే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు ధీమా వ్యక్తం చేశారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## శాంతి సందేశాలు ప్రార్ధనల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్19: గాస్పల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడివాడ బైపాస్ రోడ్ లోని గ్రేస్ గార్డెన్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శాంతి సందేశాలు ప్రార్ధనల్లో పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు. తొలిరోజు రెవరెండ్ బర్నబాస్ సజ్జ, బైబిల్ ఉపదేశములు విశ్వాసులకు క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. సర్వమానవాళి క్రీస్తు చూపిన శాంతి, సమానత్వం, కరుణ మార్గాల్లో పయనిస్తే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని మినిస్ట్రీస్ చైర్మన్ బర్నబాస్ సజ్జా అన్నారు. ఈ నెల 21వ తేదీ వరకు శాంతి సందేశాలు సభలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 19: సంకటహర చతుర్దశినీ పురస్కరించుకొని గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలను వేదపండితుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతుల జంటలు లక్ష్మీ గణపతి హోమం పూజలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంకటహర చతుర్దశినీ లోకకళ్యాణార్థం, పాడిపంటలతో మానవాళి సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కమిటీ సభ్యులు బంటుపల్లి సూర్య నారాయణ, సిద్ధాబత్తుల నీలవేణి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాంతియుత నిరసనలపై అక్రమ కేసులు దుర్మార్గం..



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ నియోజక వర్గం లోనిఈపూరు మండలం అంగలూరు గ్రామం ఎస్సీ కాలనీలో గత ఏడాది డిసెంబర్ నెలలో వరుసగా మూడు రోజుల పాటు కరెంట్ బిల్లులు చెల్లించలేదనే కారణంతో విద్యుత్ శాఖ ఎస్సీ కాలనీకి కరెంటు సరఫరా నిలిపివేయడంతో నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో నాడు ఎస్సీ కాలనీ వాసులతో కలిసి కాలనీలో శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపట్టగా,ఈపూరు పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి నాలుగు నెలల తర్వాత నోటీసులు ఇవ్వడం దారుణమనిపల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అక్రమ కేసులను ఖండిస్తూ మంగళవారం పల్నాడు జిల్లా ఎస్పిని కలసిన జి.వి ఆంజనేయులు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కరెంటు బిల్లులు చెల్లించలేదని కాలనీ కి కరెంటు కట్ చేయడంతో అందకారంగా మారి విష సర్పాలు కీటకాల సంచారంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని కాలనీ వాసులు భయాందోళనలు చెందుతున్న పాలకులు అధికారులు స్పందించ కపోవడంతో బాధితులు తమను సంప్రదించగా విద్యుత్ శాఖ అధికా రులతో చర్చించడం జరిగిందన్నా రు. స్పందించిన ఉన్నతాధికారులు ఎస్సీ కాలనీ కి కరెంటు సరఫరా చేయటం జరిగిందని, ఎస్సీ కాలనీ వాసులు సమస్యపై శాంతియుతం గా నిరసన తెలియ జేస్తే ఈపూరు పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి నాలుగు నెలల తర్వాత తనకు నోటీసు ఇచ్చేందుకు సోమవారం వచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే భావప్రకటన స్వేచ్ఛ, నిరసన తెలియజేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు.ఆ హక్కులను కూడా అతిక్రమించి పోలీసులు అక్రమ కేసులు బనాయించడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమేనని మంగళూరు ఎస్సీ కాలనీలో జరిగిన నిరసన పై సమగ్ర విచారణ జరిపి ఎస్సై తమపై, పార్టీ నాయకులు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు వ్యక్తి వేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈపూరు ఎస్సై వెంకట్రావు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు దగ్గరి బంధువు కావడంతో స్వామి భక్తి చాటుకునేందుకు టీడీపీ కార్యకర్తలపై నాయకులపై ఇటువంటి అక్రమ కేసులు పెట్టడమే కాక, ప్రజా సమస్యలపై ప్రశ్నించడం కూడా నేరంగా భావించి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, అంగలూరు ఎస్సీ కాలనీలో శాంతియుతమైన నిరసన పై ఈపూరు ఎస్సై బనాయించిన అక్రమ కేసులు పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేసి పోలీసులపై ప్రజల్లో నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు పై కూడా నిష్పక్షపాతమైన విచారణ జరిపి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని వారు కోరారు. స్పందించిన ఎస్పీ కేసులపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తానని చెప్పార ని వారు తెలిపారు.

## మహిళల ఫోన్ లో దిశ యాప్ ఉంటే రక్షణ:
## సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిషి కేశ్వర రెడ్డి




లింగాల,ప్రజాపాలన ప్రతినిధి : మండల వ్యాప్తంగా మహిళలు మొబైల్ నందు దిశ యాప్ ఇన్స్టాల్ చేసుకుని రక్షణ పొందే విధంగా చర్యలు చేపట్టినట్టు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిషి కేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దిశా ఆప్ ఇన్స్టాల్ చేయు కార్యక్రమం గత వారం రోజులుగా జరుగుతున్నదని మహిళలు దిశా అప్ వాడడం వల్ల మహిళలు ప్రయాణాలలో ఉన్నప్పుడు ట్రాక్ మై రూట్ అనే ఆప్షన్ ఎంపిక చేయడం , ప్రమాదం అని భావించినపుడు మొబైల్ ను షేక్ చేయడం ద్వారా లైవ్ లొకేషన్ వారి శ్రేయస్సు కోరే ఇద్దరు వ్యక్తులకు అలర్ట్ వెళుందని సంబంధిత పరిసర ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరడం ద్వారా పోలీసులు రక్షణ చర్యలు చేపడతామని వివరించారు. లింగాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వైయస్ఆర్ క్రాంతి పథం ఆంజనేయులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 600 స్వయం సహాయక సంఘాల లో ఆరు వేల మంది మహిళలు వారి కుటుంబ సభ్యులు దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయాలలో రక్షణ పొందే విధంగా మహిళా సంఘాల్లో అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా మాధవ రెడ్డి ఏ ఎస్సై ప్రభాకర్ సచివాలయం మహిళ పోలీస్ రాజేశ్వరి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు సిద్ధపడండి..
## అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోండి



బాపట్ల జిల్లా ప్రజా పాలన: పరీక్షలకు సిద్ధపడండి అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకొండి అని కర్లపాలెం ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు.మంగళవారం స్థానిక బీ.సీ హాస్టల్ కర్లపాలెం విద్యార్థులకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వారు పదో తరగతి ఎగ్జామ్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు అందించారు.ఈ కార్యక్రమాన్ని ఆ చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.మొహిద్దీన్ బేగ్ వారి సహకారంతో నిర్వహించినట్లుగా పోలీస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉంటున్న 30 మంది విద్యార్థులకు పరీక్షల అట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుర్ల రాజేష్ హాస్టల్ సిబ్బంది నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన జిల్లా ఎస్పీ



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులై ,బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి పి.వెంకట జ్యోతిర్మయిని మంగళవారం జిల్లా ఎస్పి ఐశ్వర్య రస్తోగి కలిశారు, జిల్లా కోర్ట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసారు.

## బిఎఎస్ఎఫ్ ఎక్స్పోనస్‌తో
## చీడపీడల నుండి పంటలకు రక్షణ




గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : బిఎఎస్ఎఫ్ ఆవిష్కరించిన ఎక్స్పోనస్ కీటకనాశినితో భారతదేశం లోని రైతులు తమ పంటలను రక్షించుకుని, ఉత్పాదకతను పెంచుకోగలుగుతారు. ఈ అగ్రగామి సొల్యూషన్ బిఎఎస్ఎఫ్ యొక్క కొత్త క్రియాశీల ఇన్‌గ్రీడియంట్ బ్రోఫ్లనిలైడ్ తో ప్రత్యేక ఫార్ములేషన్‌లో శక్తివంతమైంది. సోయాబీన్, కంది, మిరప, టొమాటో, వంగ, క్యాబేజి పంటల్లో గొంగళిపురుగులు, థ్రిప్స్ లాంటి కీలక చీడపీడలను నియంత్రించేందుకు ఉపయోగించడానికి ఎక్స్‌పోనస్ రిజిస్టరు చేయబడింది. ఈ సందర్భంగా బిఎఎస్ఎఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణ్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ పంట రక్షణలో తాము తాజాగా తీసుకొచ్చిన వినూత్న ఉత్పాదనతో భారతీయ రైతులకు మేలు కలుగుతుందని అన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను ఎంపీడీవో
## దృష్టికి తీసుకెళ్లినా గన్నవరం జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్19:ఉపాధి హామీ పథకం అమలులో కూలీలు సమస్యలు పరిశీలించ టానికి ఈ రోజు గన్నవరం మండలం బుద్దవరం గ్రామంలో జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గారు ఏ.పి.ఓ.సత్య ప్రియ గారితో ఈ రోజు బుద్ధవరం గ్రామంలో పని చేస్తున్న కులీలను వారి సమస్యలను అడుగగా వారు ప్రభుత్వం నుండి హెల్త్ కిట్లు, పలుగులు,మజ్జిగ సరఫరా చేయాలని వారు కోరారు అంతటా మిరు చెప్పిన సమస్యలు పై అదికారులకు తెలియజేసి పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇవ్వటం జరిగింది అక్కడ నుండి గన్నవరం యం.డి.ఓ. కార్యాలయానికి వెళ్లి యం.పి.డి.ఓ. సుభాషి నీ గారికి కూలీలు చెప్పిన సమస్యలు చెప్పి వెంటనే పరిష్కారం చేయాలని కోరటం జరిగింది యం.డి ఓ. గారు స్పందించి నేను జిల్లా అధికారులకు తెలియజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ ఏ సాయి పంకర్ బుద్దవరం గ్రామ మాజీ సర్పంచ్ గండికోట దశరథ రామయ్య ,పిల్డ్ అసిస్టెంట్ టి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెంట్ కంపెనీలు కూడా బాధ్యతతో ప్రజా
## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలి

**మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జోగి రమేష్**



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేరువ చేస్తోందని రాష్ట్ర గనులు, ఇంధన, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జోగి రమేష్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు, భారీ ఎత్తున తలపెట్టిన నిర్మాణాలకు అవసరమైన సిమెంట్ ను తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సిమెంట్ కర్మాగారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయంలోని మూడోబ్లాక్ లో మంగళవారం వైయస్ఆర్ నిర్మాణ్ లో భాగంగా సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాలకు సిమెంట్ కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో ఆయా పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. గతంలో ప్రభుత్వంతో చేసుకున్న అవగాహన మేరకు పరిశ్రమలు సిమెంట్ ను అందించాల్సి ఉందని, అయితే కొన్ని కంపెనీలు తమకే నిర్దేశించిన దానిలో ముప్పై శాతం కూడా అందించలేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం శ్రీ వైయస్ జగన్ గారు 31 లక్షల మందికి ఇళ్ళస్థలాలు ఇచ్చారని, మొదటి దశలో 16 లక్షల ఇళ్ళ నిర్మాణం ప్రారంభించారని మంత్రులు తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు, విలేజ్ క్లీనిక్స్, బల్క్ మిల్క్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు ఇలా ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ విభాగాల పక్కా భవనాలు నిర్మాణం జరుగుతోందని, నాడు-నేడు కింద కూడా పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ నిర్మాణ పనులకు సిమెంట్ అవసరాలను ఆయా కంపెనీలు తీర్చాల్సి ఉండగా, అనుకున్న మేర సిమెంట్ సరఫరా చేయడం లేదని అన్నారు. సిమెంట్ కంపెనీల ప్రతినిధులు తమ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, సీఎం తో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మేలు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి పరిశ్రమలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంట్ విషయంలో కొరత ఏర్పడితే అంతిమంగా ప్రజలకు నష్టం జరుగుతుందని, దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. దీనిపై సిమెంట్ కంపెనీల ప్రతినిధులు కూడా మరోసారి సమీక్షించుకోవాలని, తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సిమెంట్ సరఫరాను సకాలంలో అందించాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తిపై సిమెంట్ కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. నిర్దిష్ట కాలవ్యవధిలోనే సిమెంట్ సరఫరాను పెంచుతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, గృహనిర్మాణ సంస్థ ఎండి నారాయణ్ భరత్ గుప్తా, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన, గనులశాఖ సంచాలకులు విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో చోరీ కి గురైన
## ఐ ఫోన్ చేధించిన విజయవాడ సైబర్ క్రైం పోలీసులు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్19:ఆదివారం రాత్రి గన్నవరం ఆర్టీసి బస్టాండ్ ఎదుట ప్రియాంక పాన్ షాపు వద్ద ఒక వ్యక్తి మజ్జిగ ప్యాకేట్ కొనుగోలు చేశాడు. షాపు యాజమాని రమేష్ దుకాణం మాసివేసేందకు బయట వచ్చి సామాన్లు లోపలికి పెడుతున్నాడు. షాపులో. ఎవరు లేకపోవడం గమనించి ఇదే అదునుగా భావించి షాపు కౌంటర్ వద్ద ఉంచిన ఐ ఫోను దొంగిలించి జేబులో పెట్టుకుని అక్కడ నుంచి మెల్లగా జారుకున్నాడు. కొద్ది సేపటికి విషయం తెలుసుకుని సైబర్ క్రైం %ఽ%గన్నవరం పోలీసులకు రమేష్ ఫిర్యాదు చేశారు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో తస్కరించిన ఫోను నీ గుర్తించారు. దొంగలించిన వ్యక్తి ని అదుపులోకి. తీసుకుని సెల్.ఫోను.రికవరీ చేశారు. ఈ రోజు సైబర్ క్రైం సిఐ కె.శ్రీనివాసరావు రికవరీ చేసిన ఫోనుని షాపు యాజమాని రమేష్ కి అందజేశారు 65వేల రూపాయలు ఖరీదు గల ఫోను పోయిందని అనుకున్న అశలు ఒదిలేసుకున్న సమయంలో చేధించి తిరిగి ఫోను అందజేసిన పోలీసులకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు

## విజయవాడలో శరవేగంగా
## జరుగుతున్న సింహాద్వని షూటింగ్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్19: శ్రీలక్ష్మి భవాని ఫిలిమ్స్ సింహాధ్వని చిత్రం ఎస్. ఎస్. స్వామి దర్శకత్వం లో షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. విజయవాడ పరిసర ప్రాంతాలైన వాంభేకాలనీ, ప్రకాష్ నగర్, పాయకపురం, గాంధీనగర్, వై. ఎస్. ఆర్. కాలనీ, నైనవరం, విజయవాడ పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది. కెమెరా వడ్డీ వెంకటేష్, సంగీతం రవికుమార్ హీరో వశిష్ట, విశాఖ శ్రీకాంత్, ఎన్. డి. అజయకుమార్, బెజవాడ కృష్ణ, నిడదవోలు శ్రీనివాస్ నటిస్తున్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న 16వ వర్ధంతి కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 19 : సర్దార్ గౌతు లచ్చన్న 16 వ వర్ధంతి కార్యక్రమాలను గుడివాడ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 16 వార్డు లోని గౌతు లచ్చన్న విగ్రహానికి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పలువురు టిడిపి నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నిబద్ధతగల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం సర్దార్ గౌతు లచ్చన్న అని రావి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని, సర్దార్ గౌతు లచ్చన్న ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తామంతా కృషిచేస్తున్నామని రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, షేక్ జానీ, ముల్లపూడి రమేష్ ,రామిదేని వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరు గ్రామాన్ని
## సందర్శించిన జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్19: విజయవాడ రూరల్ మండలం నిడమనూరు గ్రామానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు సందర్శించారు ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వాటి అమలు తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అమలు జరుగుతున్న తీరుపై సర్పంచ్ రంగారావు ను అడిగి తెలుసుకున్నారు ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆజాధి కా అమృత్ మహొత్సవం కార్యక్రమంలో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన సర్పంచ్ శీలం రంగరావును అభినందించి సన్మానించారు.అదే విధంగా ఈవో.ఆర్డీవో శేషగిరిరావుని, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్ లను కలెక్టర్ ఢిల్లీ రావు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మరియు గ్రామ వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్విమ్మర్ పిల్లా దుర్గారావుకు
## ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభినందనలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు నగరంలో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లా దుర్గారావును ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభినందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో ఆయనను ఘనంగా సత్కరించారు. 100 మీటర్ల బటర్ ఫ్లై, 100 బెస్ట్ స్ట్రోక్ ఈవెంట్లలో తొలి స్థానం., 400 మీటర్ల స్విమ్మింగ్ ఈవెంట్‌లో రెండో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో దుర్గారావు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్త వాలంటీర్

**పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్**



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 19:కృష్ణా జిల్లా, పామర్రు నియోజకవర్గం,తోట్లవల్లూరు మండలం ఈ రోజు (19/22) న మండలంలోని పెనమకూరు గ్రామంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్త ఈ గ్రామ వార్డు వాలంటీర్ అని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చెప్పారు.... మండలంలో ఉత్తమ సేవలందించిన గ్రామ సచివాలయ వాలంటీర్ల సత్కార సభలో మాట్లాడుతూ నిరంతరం గడపగడపకు వెళ్లి సేవలందిస్తున్న జగన్మోహన్ రెడ్డి సైన్యమే ఈ వాలంటీర్ అని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ఇంటి గడపకు చేర్చగలిగే వ్యవస్థ సచివాలయ వాలంటీర్ వ్యవస్థ అని భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని అత్యుత్తమ వ్యవస్థని ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు మారుమూల గ్రామ చిట్టచివర ఇంటికి అందించే వ్యవస్థ వాలంటీర్ ఈ వ్యవస్థ అవినీతికి అందనంత ఎత్తులో సేవలు అందిస్తున్నారని వారి సేవలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశించిన లక్ష్యం వైపు పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరును తీసుకొస్తున్న వాలంటీర్లకు వందనం అని అన్నారు..

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా, పని చెయ్యాలి: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

చీరాల, ఏప్రియల్ 19, ప్రజాపాలన : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా పోలీసు కార్యాలయంలో బాపట్ల, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీలు, సిఐలు, అధికారులతో నేర సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం నందు,ఎస్పీ దర్యాప్తులో ఉన్న పోక్సో కేసులు, అన్ని గ్రేవ్ కేసులపై సమీక్షించారు. సర్కిల్ వారిగా పెండింగ్ కేసుల వివరాలు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్ట్, దర్యాప్తు తీరుతెన్నులపై జిల్లా ఎస్పీ,అధికారులను ఆరాతీసి, సంబంధిత కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా, యుఐ కేసులు తగ్గించుకోవా లని, నిర్ణీతగడువులోపు దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పోక్సో కేసులపై సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు, పురోగతి, ముద్దాయిల అరెస్ట్, చార్జిషీటు



దాఖలు చేసే విషయాలలో తగిన సూచనలు, మార్గదర్శ కాలు జారీ చేశారు. పెండింగ్ కేసుల సంఖ్యను, త్వరితగతిన తగ్గించడానికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం, అధికారులు చర్యలు తీసుకో వాలని, పోక్సో యాక్ట్ కేసులలో ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత, నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటకు, ప్రత్యేక భాద్యత తీసుకోవాలని, పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని, పోక్సో కేసులు 7 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి, బాధితులకు సత్వర న్యాయం అందిం చాలని ఆదేశించారు.జిల్లాలో నాటుసారా నిర్మూలనకు,అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో, పోలీసు అధికారులు మరియు సెబ్ సిబ్బంది సంయుక్తంగా,నాటుసారా కాచే స్థావరాలపై నిరంతర దాడులు చెయ్యాలని, క్షేత్ర స్థాయిలో ఇన్‌ఫార్మర్స్ వ్యవస్థను బలోపేతం చేసుకొని, జిల్లాను నాటు సారారహితంగా చేయుటకు, ప్రతిఒక్కరు కృషిచేయాలని తెలియచేశారు.పోలీస్‌స్టేషన్ల పరిధిలో, మహిళలకు దిశయాప్ పై, విస్తృతంగా అవగా హన కల్పించాలని, వార్డు/సచివాలయ మహిళా పోలీసులతో,దిశ యాప్ డౌన్లోడ్ చేయించాలని సూచించారు. ఫోక్సో కేసులు రేప్ కేసులలో, దర్యాప్తువేగాన్ని పెంచాలని, కీలకమైన కేసుల్లో శాస్త్రీయపద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని తెలియచేశారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని దొంగిలించిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక టీంలుగా ఏర్పాటుచేసుకోవాలని, అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. పాత నేరస్తులు మరియు రౌడీషిటర్ల దినచర్యపై నిఘాపెంచాలని, పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న చెడుప్రవర్తన గల వారికి, ట్రబుల్‌మాంగర్స్‌కు కౌన్సిలింగ్ ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతంకల్గించే ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని తెలిపారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను, మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్లో తనిఖీలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరాలు దోపిడీల నివారణకు సమర్ధవంతమైన బీట్లు, పికెట్స్, లర్కింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ, సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల లో, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా, ప్రోత్సహించా లన్నారు. పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ, సమర్ధవంతంగా పని చేయాలని, ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి, భాదితుల కు న్యాయం చేకూరుస్తామనే,, భరోసా కల్పించాలని అన్నారు. సిబ్బంది ఎవరైనా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే, అట్టివారిని ఉపేక్షించేది లేదని, వారిపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ శ్రీనివాస రావు, చీరాల డిఎస్పీ శ్రీకాంత్, డీ.సీ.ఆర్.బి డిఎస్పీ లక్ష్మయ్య, సర్కిల్ సిఐలు పాల్గొన్నారు.

## మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలన



వినుకొండ ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): కళాసాగరి ట్రస్ట్ నిర్వహించిన ఆహ్వాన నాటిక ప్రదర్శనలు సోమవారం రెండో రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ప్రారంభకులుగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. మరుగు పడుతున్న మానవ సంబంధాల ప్రాముఖ్యతను చాటాయి చదువు సంపాదన కోసం విదేశాలకు పరుగులు పెడుతున్న నేటితరం అక్కడి నాగరికత మోజులో సాంప్రదాయాలను మరిచిపోతున్నారు కన్న బిడ్డలు విదేశాల్లో ఉంటే ఆఖరి చూపు నకు నోచుకోని జీవితాలు ఎన్నో పిల్లలు ఎక్కడ ఉన్నా ఎంత దూరంలో ఉన్నా చివరిలో వాళ్లని చూడాలని పడే తపన కు మరో రూపం పాశం నాటిక ఇతివృత్తం హైదరాబాద్ కళాంజలి కళాకారులు సక్కగా నటించారు రెండో ప్రదర్శన పోతులూరి వారి జగడపు తనువుల జాతర నాటిక అపార్థాలకు మూలాలు తెలుసుకుని పరిష్కార దిశగా పైన ఇస్తే దాంపత్య జీవితం వదిలం అన్న సందేశాన్ని పంపింది నిర్వాహకులు కూచి రామాంజనేయులు బ్యాంకు నాగేశ్వరావు ముత్తినేని గిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం




భీమవరం, ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :స్పందన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించడంతోపాటు నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి.మురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కార్యాలయంలో మంగళవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో స్పందన దరఖాస్తుల పరిష్కారం, ఇ ఆఫీస్ ఫైల్స్ క్లియరెన్స్ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని స్పందన దరఖాస్థులు ఎట్టి పరిస్థితులలోనూ పెండింగులో ఉండకూడదని అన్నారు. సక్రమంగా పరిష్కరించని దరఖాస్తులు మరల రీఓపెన్ చేయబడతాయని, దరఖాస్తులు రీఓపెన్ కాకుండా నాణ్యమైన రీతిలో పరిష్కార విధానం ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు ధరకాస్తుదారులతో మాట్లాడి పరిష్కారంతో సంతృప్తి చెందారా అన్నది తెలుసుకోవాలన్నారు. అనర్హుల దరఖాస్తును తిరస్కరించే సమయంలో అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. స్పందన దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ క్రిష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్ ను సందర్శించిన హౌసింగ్ పీడీ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 19: ఈరోజు బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో జగనన్న లేఔట్ లను సందర్శించిన హౌసింగ్ పీడీ రామ చంద్రన్. ఈ సందర్భంగా జగనన్న కాలనీలలో జరుగుతున్న గృహ నిర్మాణాలను ,సర్పంచ్ శ్రీమతి పిల్లా అనిత తో పరిశీలించి సంతృప్తి వక్త్యం చేసిన పి డీ రామ చంద్రన్.ఈ కార్యక్రమంలో బాపులపాడు ఎం పి డి ఓ ప్రసాద్, ఎం ఆర్ ఓ కిరణ్, హౌసింగ్ ఏ ఈ సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్యామల రావు, పాలకవర్గ సభ్యులు పిల్లా రామారావు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు రత్న సుధాకర్, బాలాజీ మరియు పంచాయితీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట



నరసాపురం, ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వ పరంగా ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తున్నామని వైద్యానికి పెద్దపీట వేస్తూ కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు మరింత అందుబాటుకి తెస్తున్నామని జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ అన్నారు. అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశాలతో మంగళవారం ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్న నరసాపురం మండలం సీతారామపురం సౌత్, నార్త్, పసలదీవి, దర్భరేవు, ఎల్బీచర్ల, వేములదీవి, లక్ష్మణేశ్వరం, పెదలంక, సారవ, సరిపల్లి, చిట్టవరం గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 11,40 వేల రూపాయల విలువ గల చెక్కులను ఆయన స్వయంగా అందించారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వంలో ఆరోగశ్రీని పూర్తి బలోపేతం చేసామని గత ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, జేవీఆర్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, అడబాల అయ్యప్పనాయుడు, గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఏప్రిల్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణతో అభివృద్ధి పనులపై చర్చించారు .ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన ఆరాతీశారు. పట్టణంలో డ్రైన్లలో సిల్టు తీసే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యంగా శానిటేషన్ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పట్టణాన్ని సుందరీకరణగా తీర్చి దిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించడం జరిగిందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులోనూ శివారు ప్రాంతాలలో సైతం సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని ఆదిశగా వార్డుల వారీగా పరిశీలన చేయాలని కమిషనరుకు సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మెంటేవారితోట రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని శాసనసభ్యులు ఆదేశించారు.

## పర్మిషన్ పేరుతో యదేచ్చగా ఇతర ప్రాంతాలకు అక్రమ మట్టి తోలకాలు..



గోకవరం ప్రజాపాలన విలేకరి ఏప్రిల్ 10 :.గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో వున్న రాజు చెరువు లో గత కొద్దిరోజులుగా అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయి.ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి సంబందించిన ఈ చెరువు లో త్రవ్విన మట్టిని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చెరువు గట్టును వెడల్పు చేయుటకు లేదా, చెరువు కింద ఉన్న ఆయుకట్టు రైతుల వ్యవసాయ పొలాల వల్లాలు పూడ్చుకోవడానికి కానీ, ఉపయోగించవలిసి వుండగా, రూల్స్ కి విరుద్ధం గా బయట ప్రాంతాలకు,ఇటుక బట్టీలకు,నర్సరీలకు, కోరుకొండ,గోకవరం,రాజానగరం అంటూ వేరు వేరు గ్రామాలకు మట్టిని తరలిస్తున్నారని మాజీ యం.పి.టి.సి సభ్యులు నల్లాల వెంకన్నాబాబు ఆరోపిస్తున్నరు...ఈ చెరువు మట్టిని తరలించు కోవడానికి, ఆచ్చుతాపురం గ్రామానికి కచెందిన బత్తుల వీరబాబు అనే వ్యక్తి పేరు మీద పెర్మిషన్ తీసుకుని , రూల్స్ కి విరుద్ధం గా బయటకు తరలిస్తున్నారు. బత్తుల వీరబాబు,అతని వర్గ సభ్యులుతో, కలిసి, ఈ మట్టి త్రవ్వకాలు సాగిస్తున్నారు.. ఈ విషయం ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళినా పట్టించుకునే ప్రయత్నం చేయలేదనే.ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయం పై కలక్టర్లు కు సైతం పిర్యాదు క్యడం జరిగిందన్నారు.తక్షణమే సంబధిత అధికారులు స్పందించి, ఈ మట్టి అక్రమ త్రవ్వకాలు వెంటనే ఆపించవలిసింది గా, గ్రామ ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## ఘనంగా మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు





కారంపూడి... ఏప్రిల్19...ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లోని ఇనుప రాజు పల్లి గ్రామంలో మాచర్ల టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇనుప రాజు పల్లి గ్రామం లో పల్నాడు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి మాజీ జెడ్పీటీసీ గోళ్ళ శ్రీనివాస్ యాదవ్ విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కేక్ కట్ చేసి బ్రహ్మానంద రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్,గుర్రపు శాల శ్రీను,చల్లా కొండలు,చల్లా సుబ్బయ్య, జీనుగు నాగరాజు,గోవింద రాజు,గోవింద రెడ్డి,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెసిడెంట్ ఎన్నికల వేళ... కిం కర్తవ్యం

(మొదటి పేజీ తరువాయి)

యూపీఏ కూటమి ముస్లిమేతర అభ్యర్థిని నిలిపే సాహసం చేయకపోవచ్చు. చేస్తే, అదికూడా బీజేపీకే రాజకీయ అనుకూలాంశంగా మారుతుంది. అందులోనూ, ఆరీఫ్ మహ్మద్ ఖాన్.. యూపీకి చెందిన నాయకుడు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన, కేంద్రంలో అధికారంలోకి రావాలంటే అత్యంత కీలకమైన యూపీలో మరింత పట్టు సాధించడానికి ఆరీఫ్ ఖాన్‌తో బీజేపీ మరో పావును కదుపనుందని అంటున్నారు. ఆరీఫ్ ఖాన్ పలు పార్టీలు మారుతూ వచ్చారు. కాంగ్రెస్‌తో రాజకీయ అరంగేట్రం చేసినా.. ఆ తర్వాత జనతాదళ్‌లో చేరి.. కేంద్ర మంత్రి కూడా అయ్యారు. పదవులు అనుభవించాక బీఎస్పీలో చేరారు. అనంతరం బీజేపీ కండువా కప్పుకొని.. 2019 నుంచి కేరళ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఇలా, రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ, గుజరాతీ, పటేల్, మహిళ.. లెక్కలేసుకొని మరీ ఆనందీబెన్‌ను సెలెక్ట్ చేస్తున్నారని విశ్లేషిస్తున్నారు. ఇక, ఉపరాష్ట్రపతి కేండిడేట్‌గా ముస్లిం, యూపీ కోటాలో ఆరీఫ్ మహ్మద్ ఖాన్‌ను ఎంపిక చేయనున్నారని చెబుతున్నారు. ఎన్డీఏ అభ్యర్థులుగా త్వరలోనే వారి పేర్లను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం. అదంతా సరే.. దక్షిణాది కోటాలో వెంకయ్య నాయుడును ప్రెసిడెంట్ అభ్యర్థిగా నిలబెడుతారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఇప్పుడు కొత్త పేర్లు వినిపిస్తుండటంతో.. దక్షిణాది వాసుల్లో మరోసారి అసంతృప్తి రగిలే అవకాశమైతే లేకపోలేదు. ఆ సెగ మరింత రాజుకుంటే.. జాబితాలో పేర్లు తారుమారు అయినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. బీజేపీ రాష్ట్రపతి అభ్యర్థిగా వెంకయ్యకు ఛాన్సెస్ ఇంకా ఉన్నాయని చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో...

## ఎం వి ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్యోగాల పరంపర

కంచికచర్లఏప్రిల్19(ప్రజాపాలనప్రతినిధి)మండలంలోని పరిటాల ఎం వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఉద్యోగాల పరంపర కొనసాగుతున్నట్లు కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ముత్తవరపు శివరామకృష్ణ తెలియజేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి సెమిస్టర్ నుంచే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నట్లు తెలిపారు. టిసిఎస్, విప్రో, సూర్య టెక్ సొల్యూషన్, హెచ్ సి ఎల్, అల్ట్రాటెక్,ఇన్ఫో సిస్, కాప్జేమిని కంపెనీలలో గత ఆరు నెలల నుంచి నిర్వ హించిన ఇంటర్వ్యూలో తమ కళాశాల విద్యార్థులు 125 మందికి ఉద్యోగలు లభించాయని కళాశాల ప్రి న్సిపాల్ సురేష్ తెలిపారు.అంతే కాకుండా మరికొన్ని కంపెనీల ఫలి తలు వెలువడాల్సి ఉందని తెలిపారు. ఈ సంవత్సరం ఎం వి ఆర్ విద్యార్థులు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం మొదటి సెమిస్టర్ లోనే ఉపాధి అవకాశం రావటం హర్షణీయమని తెలిపారు. విద్యా ర్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు రావటానికి ఇప్పటి నుంచే అంతర్గత, బాహ్య శిక్షణా తరగతులు భోదిస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి అవార్డులు అందజేశారు.



## కొత్తపల్లి రామాలయంలో భారీ సమారాధన పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



గోకవరం ప్రజా పాలన విలేఖరి ఏప్రిల్ 19 :తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి తెలగళ్ళ పేట పెద్ద రామాలయం లో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షు లు జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జ్యోతుల నెహ్రూ హాజరై శ్రీరామచంద్ర మూర్తి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, ఉంగరాల గణేష్, పిల్ల అర్జున్ సారధి (చంటి బాబు) కొత్తపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు దిండిరాజు, గోకవరం మండలం దివ్యాంగుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, జగ్గంపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ మాదే ప్రేమ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు.



## లక్కీ బ్యూటీకి అలాంటి పరిస్థితి రాదు కదా..?



కన్నడ భామ రష్మిక మందన్నా ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. ఆమె లైనప్ లో ఇప్పుడు హిందీ తెలుగు తమిళ కన్నడ చిత్రాలతో పాటుగా పలు పాన్ ఇండియా సినిమాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఈ మధ్య అమ్మడి సందడి పెద్దగా కనిపించడం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.'పుష్ప' సినిమా పాన్ ఇండియా స్థాయిలో విజయం సాధించడంలో.. ఇందులో హీరోయిన్ గా నటించిన రష్మిక కు బాలీవుడ్ లో మంచి ఫేమ్ వచ్చింది. ఈ క్రమంలో హిందీ అవకాశాలు దక్కించుకుంది. అయితే ఆమె నటించిన చివరి సినిమా 'ఆడవాళ్లు మీకు జోహార్లు' ఆశించిన స్థాయిలో సక్సెస్ అవకపోవడం నిరాశ కలిగించినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ లలో ఒకరిగా వెలుగొందుతున్నప్పటికీ.. రష్మిక పాపులారిటీ 'ఆడవాళ్లు మీకు జోహార్లు' చిత్రానికి ఏ విధంగానూ సహాయపడలేదని రిజల్ట్ చూస్తే అర్థం అవుతుంది. 'పుష్ప' సినిమా కారణంగా కొన్ని నెలల క్రితం వరకు వార్తల్లో నిలిచిన ఈ బ్యూటీ.. ఒక్క పరాజయంతో సైలెంట్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు రష్మిక నటించిన సినిమా ఏదీ ఇప్పుడప్పుడే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం లేదు. అందుకే ఈ బ్యూటీ తదుపరి మూవీ వచ్చే వరకు లో ప్రొఫైల్ లో ఉంటుందని.. నెక్స్ట్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకోకపోతే నంబర్ గేమ్ నుండి తప్పుకోవాల్సి వస్తుందనే కామెంట్స్ వస్తున్నాయి. ఇకపోతే రష్మిక మందన్నా ప్రస్తుతం విజయ్ సరసన ఛ%ఉష్టుశ్రీఖజూఫ్ష్టఎ%66' చిత్రంలో నటిస్తోంది. ఇది వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రం. అలానే హను రాఘవపూడి – దుల్కర్ సల్మాన్ కాంబోలో తెరకెక్కుతోన్న 'సీతా రామం' అనే ట్రయాలజీలో ఈ ముద్దుగుమ్మ కీలక పాత్రలో కనిపించనుంది. అంతేకాదు పుష్ప రెండో భాగం 'పుష్ప: ది రూల్' సినిమాలో అల్లు అర్జున్ తో కలిసి అలరించనుంది రష్మిక. ఇక సిద్దార్థ్ మల్హోత్రా తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న 'మిషన్ మజ్ను' చిత్రంతో అమ్మడు బాలీవుడ్ లో అడుగు పెట్టనుంది. ఇదే క్రమంలో సందీప్ రెడ్డి వంగా – రణబీర్ కపూర్ కాంబోలో రూపొందే 'యానిమల్' సినిమాలో హీరోయిన్ గా నటించనుంది. అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న 'గుడ్ డే' చిత్రంలోనూ రష్మిక భాగం కానుంది. అంటే ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం అర డజనుకు పైగా క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. మరి ఈ సినిమాలు ఆమె కెరీర్ నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లడానికి ఏ విధంగా సహాయ పడతాయో చూడాలి.

## కేజీఎఫ్ 2 పై స్టార్ డైరక్టర్ ప్రశంసల వర్షం!



కేజీఎఫ్ 2 చిత్రం థియేటర్ల లో విడుదల అయినప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్ళను రాబడుతోంది. చాలా మంది ఈ చిత్రం పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిత్రం లో నటించిన నటీనటుల పై, టీమ్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం పై ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ చిత్రం పై ప్రశంసలు కురిపించిన తాజా సెలబ్రిటీ. కేజీఎఫ్ 2 చాలా అద్భుతంగా ఉంది. సాంకేతికంగా ప్రతి అంశంలో చాలా బాగా చేశారు అని, స్టంట్స్ మైండ్ బ్లోయింగ్, రాకీ భాయ్‌గా యష్ ఒక కల్ట్. ప్రశాంత్ నీల్, హొంబలే ఫిల్మ్స్ మరియు తెరపై ఈ మాయా ప్రపంచాన్ని సృష్టించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు అంటూ చెప్పుకొచ్చారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రవీనా టాండన్ మరియు సంజయ్ దత్ ముఖ్యమైన పాత్రలు పోషించారు. రవి బస్రూర్ సంగీతం అందించిన ఈ బిగ్గీలో ప్రకాష్ రాజ్ మరియు రావు రమేష్ కూడా భాగమయ్యారు.

## ఆచార్య ప్రీ రిలీజ్ వేదిక ఏ కారణంగా మారినట్లు?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఆచార్య తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో సిద్ధ అనే పాత్రలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ మెగా అభిమానులకు బిగ్ ట్రీట్ లా ఉంది. ఆచార్య, సిద్ధ పాత్రలు ఎంత పవర్ ఫుల్ గా ఉంటాయో ట్రైలర్ లో నే తెలిసిపోతుంది. మెగా స్టార్ ఇమేజ్కి ఏమాత్రం తగ్గకుండా కొరటాల మార్క్ సెన్సిబుల్ మార్క్ తో తెరకెక్కింది. ఫస్ట్ లుక్ పోస్టర్లు అంతే క్యూరియాసిటీని రెట్టింపు చేస్తున్నాయి. అన్ని పనులు పూర్తిచేసుకుని సినిమా ఏప్రిల్ 29న రిలీజ్ కి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని 23న భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. మెగా అభిమానుల సమక్షంలో యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ అందుకు వేదిక అయినట్లు సమాచారం. ఎలాంటి అడ్డంకులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం అనుమతులు కూడా జారీ చేసింది. అయితే ఈ వేడుకకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా వస్తున్నట్లు సమాచారం. చిరంజీవి..చరణ్ ల కోరిక మేరకు పవన్ కి ఆహ్వానం అందిందిట. దీంతో పవన్ ఈ వేడుకకు తప్పక హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే మెగా అభిమానులకు ట్రిపుల్ ట్రీట్ షురూ అయినట్లే. ఒకే వేదికపై చిరంజీవి..పవన్ కళ్యాణ్...రామ్ చరణ్ లను చూసుకోవడం అంటే అభిమానులకు పెద్ద పండగే. ముగ్గురిని ఒకే వేదికపై చూసి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో చిరంజీవి హీరోగా నటించిన ప్రీ రిలీజ్ వేడుక పంక్షన్ కే ముగ్గురు హాజరయ్యారు. అప్పటికే మెగా ఫ్యామిలీలో చిరు-పవన్ ల మధ్య ఏవో మనస్పర్ధలున్నాయని ప్రచారం సాగింది. ఆవే దుకకు పవన్ రావడంతో ఆ తప్పుడు ప్రచారాలకి ఫుల్ స్టాప్ పడింది. ఆ తర్వాత ఏపీలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పవన్ ఈ ప్రభుత్వానికి పెద్ద విమర్శకుడు. ఇదే ప్రభుత్వంతో చిరంజీవి ఎంతో సన్నిహితంగా మెలుగుతారు. ఆ కారణంగానూ మళ్లీ ఇద్దరి మధ్య పొరపొచ్చాలు తలెత్తినట్లు ప్రచారలోంకి వచ్చింది. వాటికి రేపటి ఆచార్య ప్రీ రిలీజ్ ఈవెంట్ ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం ఉంది. అయినా సినిమాలు వేరు..రాజకీయాలు వేరు అని అన్నదమ్ములిద్దరు ఓవైపు చెబుతూనే ఉంటారు. పార్టీల వరంగా వేరైనా..ఒకే ఫ్యామిలీ అంటారు. వాస్తవానికి ఆచార్య ప్రీరిలీజ్ ఈవెంట్ ని విజయవాడలో నిర్వహించి...ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆ వేడుకని హైదరాబాద్ కి మార్చారు. పవన్ ని రంగంలోకి దించారు. మరి దీని వెనుక అసలు కథ ఏంటి? అన్నది తెలియాలి.

## సినిమా చూసి గిన్నిస్ రికార్డు సొంతం



సినిమాను చేసిన వారు గిన్నిస్ రికార్డును దక్కించుకోవచ్చు... సినిమాలో నటించిన వారు గిన్నిస్ రికార్డ్ ను దక్కించుకోవచ్చు. కాని మొదటి సారి ఒక వ్యక్తి సినిమాను చూడటం ద్వారా గిన్నిస్ రికార్డ్ ను దక్కించుకోవడం జరిగింది. ఆయన సాధించిన రికార్డు అలాంటి ఇలాంటి రికార్డ్ కాదు. ఒక అరుదైన అద్భుతమైన రికార్డ్ ఆయనకు దక్కింది. ఇలాంటి ఒక రికార్డు కూడా ఉంటుందా అనుకునే వారు చాలా మంది ఉన్నారు. అసలు విషయానికి వస్తే ఒక సినిమాను ఒక సారి చూస్తాం.. లేదంటే రెండు మూడు సార్లు చూస్తాం. కొందరు సినిమాకు వీరాభిమానులు అయితే.. ఆ సినిమాలో నటించిన హీరోకు వీరాభిమానులు అయితే పది సార్లు చూస్తారు. సరే కొందరు వంద సార్లు చూస్తారేమో కాని వందల సార్లు చూసే వారు మాత్రం ఉండరని ఇన్నాళ్లు అనుకున్నాం. కాని అనూహ్యంగా అమెరికాలో ఒక్క సినిమాను వందల సార్లు చూసి రికార్డు ను దక్కించుకున్నాడు. అమెరికా ఫ్లోరిడా కు చెందిన రామిరో అలనిస్ అనే వ్యక్తి మూడు నెలల గ్యాప్ లో స్పైడర్ మ్యాన్.. నో వె హోమ్ సినిమా ను ఏకంగా 292 సార్లు చూశాడు. ఈ విషయం ఇప్పుడు ప్రపంచం మొత్తం చర్చనీయాంశంగా మారింది. అతడు వెళ్లిన ప్రతి సారి కూడా సినిమా కు సంబంధించిన టికెట్ ను లేదా వీడియోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశాడు. ఈ సినిమాను చూడటం కోసం అతడు తన జీవితంలో 720 గంటలను కేటాయించాడట. అంతే కాకుండా 3400 డాలర్లను ఖర్చు చేసినట్లుగా చెప్పుకొచ్చాడు. ఇండియన్ రూపాయల లెక్క అనుసారంగా 2.59 లక్షల రూపాయలను ఆయన ఖర్చు చేశాడు. మొత్తానికి అతడు దక్కించుకున్న రికార్డ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అతడు సినిమా నచ్చి చూశాడా.. ఇలా రికార్డు కోసం చూశాడా అంటూ మరికొందరు చర్చించుకుంటున్నారు.

## అందరూ ఎదురు చూస్తున్న 'ది కాశ్మీర్ ఫైల్స్' ఓటీటీ అప్డేట్




ఇటీవల ది కశ్మీర్ ఫైల్స్ సినిమాను మార్చ్ 11వ తేదీన దేశ వ్యాప్తంగా రిలీజ్ అయింది. ఎలాంటి ప్రమోషన్లు లేకుండా సైలెంట్ గా రిలీజ్ అయి సంచలనం సృష్టించిన ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే జీ స్టూడియోస్ మరియు తెలుగు నిర్మాత అభిషేక్ అగర్వాల్ కలిసి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. మిథున్ చక్రవర్తి అనుపమ్ ఖేర్ పల్లవి జోషి వంటి ఎంతో మంది బాలీవుడ్ యాక్టర్స్ ఈ చిత్రంలో నటించారు. నరేంద్ర మోడీ కూడా ఈ సినిమాని చూసి చిత్ర యూనిట్ ని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు బాలీవుడ్ టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ది కశ్మీర్ ఫైల్స్ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇక ఈ సినిమా బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లనే రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా 250 కోట్ల మార్కును దాటేసింది. అయితే ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని దేశ వ్యాప్తంగా ప్రజలు వేచి చూస్తున్నారు. అయితే ది కశ్మీర్ ఫైల్స్ సినిమా మే నెలలో జీ 5లో విడుదల కానుంది. అతి త్వరలో మేకర్స్ ఈ చిత్రాన్ని ఓటీటీ రిలీజ్ డేట్ ను ప్రకటిస్తారు. ఈ చిత్రానికి పలు రాష్ట్రాల్లో ట్యాక్స్ మినహాయింపు కూడా ఇచ్చారు. యూపీ కర్ణాటక గుజరాత్ హర్యానా లాంటి రాష్ట్రాల్లో ఈ సినిమాకి ఎంటర్ టైన్ మెంట్ ట్యాక్స్ మినహాయించారు. అస్సాం గవర్నమెంట్ అయితే ఈ సినిమా కోసం తమ ఉద్యోగులకు సెలవును కూడా ప్రకటించింది. ఎక్కడ చూసినా సినిమాకు పాజిటివ్ రివ్యూలే వచ్చాయి. విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది. అంతే కాకుండా రూ. 18 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం.. విడుదలైన 5 రోజుల్లోనే వరల్డ్ వైడ్ గా రూ.67.35 కోట్ల కలెక్షన్లను సాధించింది. ది కశ్మీర్ ఫైల్స్ సినిమా కథ 1980 నుంచి 90లలో కశ్మీర్ పండిట్ లపై సాగిన సామూహిక హత్యాకాండని తెలుపుతుంది. కశ్మీర్ లోని హిందువలపై పాకిస్థాన్ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దారుణ మారణ కాండకు పాల్పడ్డారు. కశ్మీర్ పండిట్లను విచక్షణ రహితంగా చంపేశారు. ఆడ వారిని మానభంగాలు చేశారు. చిన్న పిల్లలని కూడా చూడకుండా చంపేశారు. కశ్మీర్ ని స్మశానంగా మార్చేశారు. కశ్మీర్ లో ఉండాలంటే మతం మారాలని.. లేదంటే చంపేస్తామని బెదిరించారు. అడ్డుకున్న వారిని చంపేసి వారి ఆస్తులను దోచుకున్నారు. కశ్మీర్ అంటే స్వతంత్రం ముందు ఒక అందమైన ప్రదేశం హిందువులకు వేద బ్రాహ్మణులకు కశ్మీర్ పండిట్లు అంటూ స్వర్గంలా విరాజిల్లుతూ ఉండేది. కానీ స్వతంత్రం అనంతరం కొంత మంది రాజకీయ నాయకుల స్వార్థం వల్ల ఉగ్రవాదుల వల్ల పాకిస్థాన్ వల్ల కశ్మీర్ స్వరూపమే మారిపోయింది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com